విడిప్రతి ౧ అణా

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬ 103216 సెప్టెంబరు 30 వ తేది 1935 సోమవారము అర్ధ సం॥ చందా రూ. ౩

సంపుటము ౧౦. | త్రూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. ఫా. శ. ౧౩౪౪ శ్రీ యువ సం॥ ఆశ్వయుజ శు॥ ౩ సోమవారము. ౨౪ ఆబాన్ ౧౩౪౪ ఫ. | సంచిక ౪౦.

ఉర్దూ హిందీలయుద్ధము

మిర్జా అజీంబేగ్ చొగ్తాయీగారు, బీ. ఏ. ఎల్ ఎల్. బి.

(మిర్జాగారు "జమానా" అను ఉర్దూపత్రికలో వ్రాసిన వ్యాసమునకిది తెనుగుసేత. హిందీవెల్లువలో మునిగి తేలుచున్న ఆంధ్రులకిది అభిరుచి కలిగించును. మిర్జాగారు ఏమాత్రమును పక్షపాతములేక సత్యమందే దృష్టియుంచి వ్రాసినందులకు వారికి ధన్యవాదములు, నా భావములివి)

ఆరంభములో నేను చేసుకొనుచున్న యీ వ్యాసములో నేనేదభిప్రాయమునో అడిగినా హిందీభాషా పత్రికలయొక్క వ్యాసరచనరీతిగా వ్రాయగలను. నేను చాలవరకు యీ రెండుభాషలలో పత్రికలను చదువుదును. నా ఉద్దేశ్యములో ఉర్దు హిందీభాషల గురించి ప్రశ్న చేయువారు, ఆభాషలలో ప్రవీణులమని విజ్ఞీగువారు తప్ప వేరు కాదు. వీరు తమలో తాము భిన్నాభిప్రాయములు గలవారలై యీ రెండు భాషలకు ముప్పు దెచ్చుచున్నారు. ఇందువలన ఉర్దు హిందీ భాషలు రెండు వేరువేరు భాషలై పోవుచున్నవి, పోయినవి. దురదృష్టమువలన ఉర్దూలో ప్రత్యేకముగా గత యిరువది సం॥రములనుంచి పత్రికలు మనహాళ్ళీ సాహెబుల ఆధికారమునకు పాత్రములై పోయినవి. ఎప్పటినుంచి పత్రికలు వీరి అధికారమునకు లోబడినవో అప్పటినుంచి లెక్కలేనన్ని అరబ్బీభాషా పదములు ఉర్దులో ప్రబలమై పోజొచ్చెను. ఇదియే కారణము హిందువులకు ఉర్దుభాష కఠినమని తోచుటకు. వీరు క్రొత్త అరబ్బీపదములను చేర్చుటయే కాక యిదివరకు వాడుకలోనున్న హిందుస్థానీలో మార్పు జెందిన పదములను తీసివేయ మొదలిడిరి. ఉదాహరణముగా, ఎడీటర్, అనే పదము చాల కాలమునుండి ఉర్దూలో వాడబడుచుండెను. ఈపదమును "లార్టిక్షా" మరియు, "స్టేషన్" మొదలగు ఇతరపదములరీతిగ బంగాళ్, మహారాష్ట్ర, ఆరవ, తెలుగు భాషల వారుకూడ సులభముగా తెలుసుకొనుచుండిరి. అయినను మన మౌల్వీసాహెబుగారలు దీనిని తీసి పారవేసి దీనికిబదులుగా "ముదీర్" అనేపదమును తెచ్చియిరికించిరి. ఏలకనగా, మడీనా, లేక "మదీనా" అనే పదము నుగితపడిపోను సంవత్సరముల క్రిందటి పత్రికలలో లేక సంచికలలో చూపగలరా? ,ఖజాంచీ, అనేపదమునకు బదులుగా ,ఖాజన్, అని వ్రాయదొడగిరి. శాహానావర్ణమునకు సంబంధించిన యొకపనిషి ,జౌహారా, యొక్క బహువచనము ,జౌహారాత్, అనుట కూడములు ,జవాహిరు, మరియు ,మేహర,నేపదముయొక్క బహువచనము ,మెహర్నోత్,ముఖయులు "మవాహిర" రని వ్రాసిరి. ఈపదములన్నిటిని మౌల్వీసాహెబుగార్లకు లోబడిన పత్రికలలో చదివితిని. ఇందుకు ప్రత్యుత్తరము మహమ్మదీయు లీవిధముగ నీయదొడంగిరి. "హిందువులు కూడా హిందీభాషలో యిదియే చేసిరి. ఇదివరకు వాడుకలోనున్న వారి అరబ్బీపదములను తీసివేసి సంస్కృత శబ్దములను నింపదొడంగిరి." నేననుటయేమన. మీకాగోడవ యెందులకు? మీకు హిందీతో పనిలేదు. మీజాత్యను సారముగా హిందీభాష ప్రజాభాషయును కాదు మీకు సంబంధించినది యును కాదు. ఏమైనప్పటికి హిందీభాషను గురించి యెవరు యేవిధమైన ప్రశ్న చేయువారు లేరు? కానిమీరు, సర్వత్ర తెలిసికొనబడిన హిందూ మహమ్మదీయులకు సంబంధించిన భాషయొక్క వాడుకపదములను తీసివేయుచు అరబ్బీపదములను చేర్చుచు హిందీమాభాషను సంబంధించినదని తెలియుటకే యవకాశమివ్వకపోయితిరి. ముఖ్యముగా తెలిసికొన్నట్టము..........రుజీలాబాదు రజ గ్రామము యొక్క పురాతనపు

పేరు ,షేక్ గవాన, అనియుండెను. దురదృష్టమువల్ల యిది మహమ్మదీయ పండితులకు, గౌరవపథమునకు జెందిన భాగ్యశంతులకు పుట్టినిల్లై యున్నది. వీరు గ్రామముయొక్క పురాతనమైన పేరు నిచ్చగింపక దానికి "కజాగవా" నసే నొకక్రొత్త నామము నొసంగిరి. పనిముట్లమిదం జగతు కనుక పర్యాయపదముకూడా దీనికనమ్మతించి యదేశామముతో వాడదొడంగిరి. ప్రస్తుతము దీనిపేరు కజాగవానసియే.

ఎప్పుడైతే హిందువులు అరబ్బీ, ఫార్సీభాషలవభ్యసించుట వదలిరో యప్పటినుంచి మహమ్మదీయులు ఉర్దుభాషలోనక అరబ్బీభాషాపదములనిరికించుటయేకాక బహువచనము చేయుటలో ఉర్దూ పద్ధతులను,మరకొన్నివాడుయనులంగహితమువాడుకలోనున్న ఆంగ్లేయపదములను యథారీతిగానుంచి లేకభాషలో చేర్చుకొనిరి. ఉదాహరణముగా "టెలిగ్రామ్" అరబ్బీభాషలో "ట" "గ" యను అక్షరములు లేవు, దాన వారు దానిని "తెలగ్రాఫ్" లేక "తెలగ్రామ్" అని వాడుకొనిరి. కాని ఉర్దూభాషాపడితుల తెలివితేటలేమన "ఇస్" అనేఅక్షరము అభాషలో నున్నప్పటికిని అరబ్బీదైననేఅధారపడి తెలగ్రాఫ్ అని యనదొడగిరి. ఇట్టులనే "క్లాస్ప్రూస్"ముఖ్యాస్ప్రతా"ఉర్దుఎకాడమీ"యని "ఉర్దు ఎకాడమీ" యని వ్రాయ మొదలిడిరి. చివరకు, ఉర్దు హిందీభాషలో సాధ్యమైనంత భిన్నముగానుండవలెననియు,అది అరబ్బీభాషతో సాంగత్యమొనరింపవలెననియు వీరి ముఖ్యోద్దేశ

హిందీపదాలు ఉర్దూనుండి వెళ్ళగొట్టబడినవి. నేటి ఉర్దూ, అరబ్బీమానసిక పుత్రిక. నేటి హిందీ, ఉర్దూవారికి ఒకటినొకటి అర్థముచేసుకొనుటకు శత్రుమాచేయు దుబాషీలగునదము.

ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు తయారుచేయించు ఉర్దూనిఘంటులో నూర్లవేల అరబీపదాలు ఎక్కించుచున్నారు.

భద్దీఉర్దూ టంకసాల ఉర్దూకన్న మేలే!

కాపదములను తీసివేయ మొదలిడిరి. వీరభిప్రాయమేమన హిందువులు ఉర్దూభాషను తెలుసుకొనుటకు ఫార్సీ, అరబ్బీభాషల నేర్చుకొనవలయును. లేదా ఉర్దుభాషకు నీళ్ళువదలవలెను, ఇటుహిందువులో, తమకు ఉర్దువచ్చినప్పటికి దానిని గ్రాహ్యము చేసుకొనుట మస్తకమునితలంచుచున్నారు. నిజముగా చూచిన పరిపాలనాలో ఫార్సీకిబదులు సంస్కృతము దీనికాని ఉర్దువభ్యసించుచు దానిలోని అరబ్బీ ఫార్సీ భాషపదములను, యిదివరకు వాడుకలోనుండినవి, తెలుసుకొన్న ఒక హైందవుడు ప్రతిరోజు ఉర్దులోకి వచ్చుచున్న క్రొత్తఅరబ్బీ పదములను తెలుసుకొనియెట్లు కృతార్థుడుకాగలడు?

ప్రతిభాషకు, యితరభాషాకారులు తెలుసుకొనదగిన తమభాషలో సులభముగా వాడబడు పదమే చాల లాభకరముగానుండును. ఉదాహరణముగా "ఛర్మామీటరు". దీనికిబదులు ....పదము తోచెను, కారణము ఈకాలపు ఉర్దూభాషా ప్రవీణులందరికి అరబ్బీభాషపై నెక్కువ మక్కువ. రెండవతూరికూడా చెప్పెద యనుచున్నాను. ఇదంతయు తెలివితక్కువతనము. ఆరేబిశము, ఎట్లయినను నాకుమాత్రము "ఎరొప్లేను"ను "హవాయి జహాజ" నుట అందముగాను సమంజసముగాను లేదు.

"తయ్యార" అని అనవచ్చును. హిందువులు హిందీలో "దీవాన్"అనివాడిరి. దానికిబదులు మేము "తయ్యార" యని యనెదము. ఇది న్యాయముగానేయున్నది అనే ఉద్దేశ్య మెప్పటికినికూడదు. అట్లయిన ఉర్దుభాష హిందూమహమ్మదీయులకు సంబంధించినభాషయని నుడువవలెను. ఐరోపాలో క్రొత్తక్రొత్తయంత్రములు కనుగొనబడుచున్నవి. అందువలన ప్రతిదినము పదియొద్దు ఆంగ్లేయపదములు ఉర్దులోనికి రాదొడంగెను. "క్లాసు"తో "రేడియో" "లప్రుడు స్పీకరు" మరియు ఎన్నోపదములు ఉర్దూలో వాడబడుచున్నవి. ఉర్దుభాష తన్ను తనుగానుట లేదు అని అన్న దానియర్థము ప్రతి ఆంగ్లేయపదమునకు బదులుగా అరబ్బీపదము వాడుటయేనా? అటులైన లెక్కలేనన్ని అరబ్బీపదములు ఉర్దుభాషలోకి రాగలవు. ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు ఉర్దుభాష నిమిత్తమై ఒక శబ్దార్థచంద్రిక వెలువడజేయుచున్నారు. మూర్ఖకోలది అరబ్బీపదములు ఉర్దుభాషలో

వాడగలవు. అప్పుడుకదా ఆశబ్దార్థచంద్రిక ప్రకాశకుల దృష్టిలో ఉర్దుభాష సర్వత్ర తెలుసుకొనబడునది. అరబ్బీభాష నభ్యసించని హిందువులుకూడా ఈశబ్దార్థచంద్రికనొప్పుకొనుటకు సంసిద్ధులా? ఉర్దుభాషయును ముందంజవేయుం ప్రతిహైందవుడు యెందుకు ఈభయంకరమైన ఉర్దు నొప్పుకొని తీరవలెను? ఎందునిమిత్తమై సర్వత్ర వాడబడు ఆంగ్లేయపదములకు మారుగా అరబ్బీబంగారనములు?

ఇదంతయుమాత్రము సహించదగిన ధైర్యగాను. కాని యింత యింకా వృద్ధిలోనికి వచ్చుచున్నది. ఉర్దుభాషలో వాడబడు సమస్తపదములల్లో కీర ,కారము చెల్లుచున్నది. ప్రతి ఆంగ్లేయపదమునకు నుబదులు అరబ్బీపదము తప్పక వాడబడవలెనని యేకీభవించుచున్నారు. ఇటులైనరాగారాగా ఉర్దుభాషలో "అగురు" "మగుడు" "లైకిన్" తప్ప తక్కిన సమస్త పదములు అరబ్బీపదములై యుండగలవు. నాకిట్టి కారణమువలన భవిష్యత్తులో ఉర్దుభాషను తుకకు ఒక అరబ్బీభాషాకారుడు మాత్రము మిక్కిలి సులభముగా తెలిసికొనగలడని తోచుచున్నది.

గతపదునైదుసం॥రములసంచికలు తెరచిచూచిన తక్కువలోతక్కువ నూరు వాడుకపదములు తీసివేయబడినవని తెలియగలదు. కారణము అవియిప్పుడు "ఫసీహ్" గా లేవట. "కొంపెన్సా"కు మారు "ముఆవిజా" "సాఫ్"కు మారు "మీకున్" మొదలగునవి బహువచన పద్ధతులుకూడా త్రోసివేయబడినవి. అవసరముగా "లఫ్జ్" అనే పదముయొక్క బహువచనము "అల్ఫాజ్" అని వ్రాయవలెను. "లఫ్జోఁ" అని వ్రాయుట తప్పట. ఒకరు "బడా సాలానాకుమారుగా" "ఇష్తేహారాత్ బరలే" అని వ్రాయుచున్నారు. ఒకరు "రిసాలా"కు బదులు "ముజల్లా" అని వ్రాసెద. దీనిట్టి ఉర్దుభాష ఒక హిందువులకేకాక మహమ్మదీయులకుకూడా గడువరాని సముద్రమైపోయెను.

గాలిబు, హాలీ, డాక్టరు నజీరుఅహమ్మదు మొదలగువారియొక్క భాషనుచూడుము. వారి నికలనమీకు ప్రస్తుత ఉర్దూభాషస్థితి బోధపడగలదు. దానిస్థితి సగ్గముమ అరబ్బీ బంటుగా చేసినరీతిగానున్నది.

ప్రస్తుతము అరబ్బీ ఫార్సీభాషాపదములతో నిండక ఉర్దుభాషాపత్రిక ఒకటైన కాన్పించుటలేదు. పరిణామమేమన ఉర్దుభాష కఠినభాషయైపోవుచున్నది. అరబ్బీ దుస్తుల ధరించుచున్నది. కొద్దిరోజులలో మిశ్రమమైనభాషయైపోగలదు.

కొన్ని ఉర్దు పత్రికలు హిందువుల అధీనమందుకూడా నున్నవి. మహమ్మదీయులనుటయేమన "ఉర్దుభాషలో ప్రవీణులయిన హిందువులు ఉర్దూలో సంస్కృత పదములనింపి భాషను పాడుచేయుచున్నారు." ఇదికూడా నిజమే. కాని వీరి కితరులతోపనియేమి. హిందువుల ప్రతి కుటుంబములో సంస్కృతభాషను నభ్యసించినవారు నల్గురైదుగురున్నారు. వారు ఈ అరబ్బీపదములతో కలిసిన ఉర్దుకంటె సంస్కృత శబ్దములతో కలిసినదానిని సులభముగా తెలుసుకొనగలరు. వారి ఉద్దేశ్యము ఉర్దుభాషను శుద్ధిచేయుటకే స్పష్టమైయున్నది.

ముఖ్యముగా దీని ఫలితమొక క్రొత్త భాషయుత్పత్తియగునని తెలియుచున్నది. దానిని "హిందుస్థాని" అని యనగలము. ఈభాగ యిదివరకే ఆగ్రా, ఔధ్‌నాశిలలో ఒక్కమొక్క వర్ధిల్లుచున్నది. అది క్రొత్తనోడలలో భారతదేశమంతట వ్యాపించునదిగా తోచుచున్నది. దీనిలో అరబ్బీ సంస్కృత సమ్మేళన మేమిలేదు. ఇప్పటి ఉర్దు, హిందీభాషా ప్రవీణులు దీనిని గ్రామ్య భాషయని యందురు. కాని వీరియుర్కి యిది భోధపడగలదు. ఉర్దు, హిందీభాషాకారులు వీసివేసిన "ఎడేటర్" శబ్దము దీనిలో తప్పక వాడుకకొగలదు. ఇది క్రైందుకనువ మొదలు కన్యాకుమారి అగ్రమువరకు భాషించబడగలదు. ప్రతివారు దీనిని సులభముగా తెలుసుకొనగలరు. యిప్పటిస్థితి జూచిన ఒక మార్వాడి హిందీ తెలుసుకొనుట దుస్తరమై పోయినది. అదేవిధముగా ఒక హిందీభాషా ప్రవీణుడైన హైందవునికి కూడా ఉర్దు తెలుసుకొనుట దుస్తరముగా నున్నది. కావున వీరు తమలోతాము తెలుసుకొనుటకు హిందూస్థానీభాషను మాట్లాడక తీరదు.

ఎవరకు ఉర్దుభాషను బాగుపరచదలంచుకొన్నచో, వారు ప్రార్థన చేయునగా అరబ్బీ పదములు తెంతవరాకు తీసుకొనకూడదు. వాహావనను చేయుటలో అరబ్బీ పద్ధతులు ఉర్దులో తప్పని త్రోసివేయుము. ఆంగ్లేయ పదములు అరబ్బీ పదములలో మార్పుట కనులుకొనుట మత్తమ్ము. వ్రాత మూలకమైన అరబ్బీ వర్ణములను ఉర్దులోనుంచి తీసివేయవలయును. ఉదాహరణముగా "బిల్కు" లపదమును యేబ్దినుగా వ్రాసినను తప్పనకూడదు. ఉర్దు వ్రాతలో ఉచ్చారణమునకు సంబంధించని "అలీఫు", "లాం" మొదలగు యొక్కన యక్షరములను తీసివేయవలయును. వ్రాతలో "జాల్", "జా" మరియు "జ్వాల్" అక్షరములలో భేదముంచకూడదు. కాని ఇది మన మాత్సే సౌహార్దములకు నచ్చదు. ఆపరకా దేశములు యేనీతిగా అంగ్లేయమును సవరించిరో ఆవిధముగా పనుము చేసిన, ఉర్దుభాష దిక్కునదాన్ని స్థానము వహించగలదు. దీనివలన అరబ్బీభాషను ఉర్దుభాషలో చేయుటకు వీలుకలుగును.

ఆంధ్ర వాల్మీకిపై అపోహ వార్తలు

(గోపాలకృష్ణరాయ కవిగారు)

(కోదండరామభజన సమాజము, కమలాపురము)

ఆంధ్రవాల్మీకి "వాసుదాసు" అను నామాంతరముగల వావిలికొలను సుబ్బారావుగారు నిజాం రాష్ట్రమునకు దయచేయుటయు, తదనంతరము ఖమ్మము పురవాసులగు వైశ్యశిఖామణుల యాహ్వానముపై ఖమ్మము వేంచేయుటయు, అచ్చట సత్యదుర్గేశ్వరకవుల శతావధానమున కధ్యక్షతవహించ శ్రీవారిని కోరుటయు, శతావధానముభంగమగుటయు, దీనికి శ్రీవారియోగ్యయే కారణమని నిరాదరణ చూపుటయు "ప్రజామిత్ర", "గోలకొండ" పత్రికలయందు ప్రకటింపబడిన విషయములు పాఠక లోకమునకు విదితము. అపోహలచే శ్రీవారియందు నిరసించువారలగు మహాశయుల కీక్రింది విధముగా మా విజ్ఞాపన.

"అఖిలంబును రామసేవకై
యర్పించితి నిక హాయిగదా!
నిఖిలము సీతారామ మయంబని
నిశ్చయపడుటే సుఖముగదా!"

అని స్వేచ్ఛాగానముచేసిన నిష్కళంక జీవులు. వ్రాసిన మాత్రమే యూరకుండిన వారు గారు. చెప్పినంత చేసిచూపిన మహాత్ములు. తమకు కలదంతయు శ్రీరామచంద్రమూర్తి కర్పణచేసి,

"గగనంబే యిక గాండనచేలము
కాపీనంబో రామకృపక్షా."

అని సంచరించు కేవల కౌపీనధారియై యుండుట శ్రీవారిని చూచినవారెల్లరు విశ్వసింపగలరు. శ్రీవారు రచియించిన గ్రంథములను చూచినవారు ఆంధ్రదేశమున నీ గ్రంథములకెట్టి ప్రాముఖ్యతగలదో వచింపగలరు. వీని రచనయంతయు శ్రీరామచంద్రుని కైంకర్యార్థమై యొసంగబడియెను. ఇంతియేకాదు, వారికి కల యావదాస్తి శ్రీరామునకర్పణమొనరించి కేవల యుపజీవనమునకే కాలము గడుపుచు నేటికిని దేవసేవయు మహాత్ముని సేవయు చేయుచున్నారు. రమారమి లక్ష రూపాయల విలువగల వారి స్వంత ఆస్తిని "ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి కైంకర్యోత్సవముల కర్పించిన త్యాగశీలురు.

కంచర్లగోపయ్య శతకము

ప్రభువిదేకెను వక్రాద్రి రామదాసు
ననని జనముల నిరుమంగ యాగుహాగు
దేహ భిక్షుసలుపుచున్ దిరుగ కేక
పిల్ల కైంకర్య మొనరించు, నెల్లకడను
రాము కైంకర్య పక్షాల రాజిగలుగ
గనవె నాచిత్తవృత్తి కంచర్లగోప.

అని శ్రీవారు కంచర్లగోపయ్య శతకమునచెలిచ్చిన విషయము యథార్థమో కాదో కంచర్లగోపయ్య శతకమును మాత్రము చూచినవారలకు సులభముగా బోధపడగలదు.

శ్రీవారి త్యాగశీలతను నిరూపించుటకు మతియొక యంశము పొందుపరచుట యవసరమని తలంతుము. శ్రీ స్వామివారు భూమ్యాదాయ శాఖయందు క్రమముగా తహశీలువారి పదవినలంకరించి, రాజకార్యములకును రామకార్యములకును విశేషాంతర ముండుటవలన యాపదవి విసర్జించి విద్యాశాఖయందు పండిత పదవి స్వీకరించిరి. రామచంద్రునియందు ప్రేమ మధికమైనందున శ్రీవారు చేసిన త్యాగమును వారి జీవితమును సాంగోపాంగముగా తెలుసుకొనువారికి సుబోధకము కాగలదు.

శ్రీవారిర్యాశపులని తలంచుటకు విషయమును చూచిన నవ్వువచ్చును. శ్రీవారి యాధిపత్యమున సనాతనసభ కొనసాగించ నెంచిన సనాతనులిట్టి విషమస్థితి కలుగ మూకీభావము వహించుట చింత్యము. ఇది యీ విధముగా పరిణమించుటకు భక్తభావశూన్యులగు స్వాభిమానపతితులగు యీర్ష్యాళువులే కారకులు.

శ్రీవారి హృదయము, నవనీత యనూయాగహితమునుట కనేక యాధారములు కలవు. ప్రసంశనీయమగు విషయమేమన శ్రీవారు విశిష్టాద్వైత సాంప్రదాయకులయ్యును తమదేమతమనిన భాగవతమతమని సెలవిచ్చుచుందురు. ఇందుకు శ్రీవారి సుభాషితమే యాధారము. శ్రీవారు ముముక్షుహిత చర్యాయం దీక్రింది విధముగా సెలవిచ్చినారు.

ఎవ్వరైనను నీ మతమేదియనిన
భక్త మతమని చెప్పుమీ భయమునులేక.

ప్రథమమున మనవిచేసినట్లు స్వామివారి జీవితములోని యనుసరణీయ మార్గములను శ్రీవారి సుభాషితములు నేకరవుపెట్టి తలంతుమేని సామాన్యముగా నొక గ్రంథమగును. కావున నీ విషయమును నింతటితో విడిచి శ్రీవారిగ్రంథరాజములను తిలకించి సదభిప్రాయము నెలకొల్పుకొందురని విశ్వసింతుము.

శ్రీవారి పాదధూళి సోకినంత మాత్రమున పవిత్రమగునని తలంచు దేశములనేకములు కలవు. అట్టిచో శ్రీవారు ఖమ్మము దయచేసినప్పుడు వారి కమనీయాగ్యమును సంపాదించుకొనలేక యనకొరతమును పోగొట్టుకొనిన యాశ్చర్యపుతైన ఖమ్మము పురవాసుల విషయము శోచనీయము.

సత్యదుర్గేశ్వర కవుల శతావధానపటిమను గుతించి యాకవులలో నొకక్కరి పితృపులగు చెళ్లపిళ్ల వెంకటశాస్త్రిగారు త్రిలింగ పత్రికలో ప్రకటించిన విషయమును గమనించి శ్రీ వాసుదాసస్వామివారియందు సదభిప్రాయమును నెలకొల్పుకొని, పశ్చాత్తప్తులై వారి పదకమలములకు క్షమాపణ పత్రిక నర్పించి యిహపరములకు గన్యులగుదురని కోరుచున్నాము.



గ్రామ సమాచారములు

దోపుడుగాండ్ర దుండగములు

కొత్తూరు మార్గములో ప్రయాణికుల కష్టములు

(విలేఖరి)

మొగిలిగిద్ద; 17.12.44 ఫ.

కొత్తూరు కేశవులు యను నామధేయము గల షాహుకారు యొకడు శికింద్రాబాదునుండి బండిపై సుమారు రూ. 700 ల వెలగల బట్టలు మొగిలిగిద్దకు తెచ్చుచుండగా తిమ్మాపురము స్టేషనుకు సమీపముననున్న కొత్తూరువద్ద రాత్రి పూట కొందరు దోపుడుగాండ్రు బండిని నిలిపి బండితోలువానిని బాగుగా కొట్టి క్రిందికి దింపి పైకి లేవకుండునట్లు వానితలను భూమికి అణచిపట్టి, మూటత్రాళ్ళను కట్టును కత్తిచే కోసి బట్టలను తీయుచుండగా వెనుకనుండి కొన్ని బండ్ల గంటలమ్రోతలు వినబడుటచే తాము సంగ్రహించిన బట్టలను తీసుకొని పరుగెత్తిపోయిరి. సుమారు 400 రూపాయల బట్టలు దొంగిలింపబడినవని వినికిడి. ఈసంగతి జరిగిన ముందునాడే కొందరు ఒకకోమటి శికింద్రాబాదు నుండి కొంత స్టేషనరీసామాను కట్టెపెట్టెలో పెట్టి తెచ్చుచుండగ, అదే స్థలమున వెనకనుండి, ముగ్గురు దొంగలువచ్చి పెట్టెత్రాళ్ళను కోసిరి. అప్పుడు ఆపెట్టె గభాలున క్రిందపడగా బండివాడు క్రిందకి దిగెను. ఆబండికి ముందు నడచుకొన్ని బండ్లుండు కారణముచే వారు పరుగెత్తిపోయిరి. ఆస్థలమున 15 దినముల క్రిందటకూడ నిట్లే సుమారు 200 రూపాయల బట్టలు దొంగిలింపబడినవి. ప్రభుత్వమువారు ఈ దోపుడుగాండ్ర దుండగములను నిర్మూలము చేయుటకు తొందరగా తగుఏర్పాటులు చేసినచో జనులకు ఏకష్టములేక రాకపోకలకు వీలగును.

రజతోత్సవ చందాల వసూలు

నల్లగొండజిల్లా దేవరకొండ తాలూకాలో చేరిన నడికూడె గ్రామమున మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి రజతోత్సవ చందాల వసూలుకై రా॥ వేంకటరావు దేశముఖుగారి అధిపత్యమున ఏర్పాటు చేయబడిన సభకు 50 మంది వచ్చిరి. వేనేపల్లి నరశింహారావు, కొప్పోలు, గారు విషయము చెప్పిరి. పిమ్మట మాల్గుజారి కిస్తుపై రూపాయ 1కి మూడుపైసల చొప్పున చందా ప్రోగుచేసి సర్కారువారి ఖజానాలో దాఖలుచేయుటకు అందరును తీర్మానించిరి. ఈవిషయము దేవరకొండ తహసీలుదారుగారికి తెలియచేయబడెను.

గణేశ నవరాత్రి మహోత్సవము

యువనామ సం॥ 4 భాద్రపద శు॥ ఆదివారము ఉదయము 9 గం.లకు జగత్యాల, శివవీధిలో శ్రీ జగద్గురు భజ్జజన సమాజ మందిరమున గణేశ విగ్రహమును స్థాపించి వైశ్యసోదరులు నవరాత్రోత్సవముల గావించిరి. ప్రతిదినము పగలు గ. 3 నుండి గ. 6 వరకు చౌటనరుసయ్య (హరిదాసు, వేములవాడ) గారిచే మహాభారత ఆదిపంచక హరికథా కాలక్షేపము జరిపించబడెను.

శు. 11 సోమవారం ఉదయము గ. 10 లకు సప్త ప్రహార భజనారంభమై శు. 12 మంగళవారము ఉదయము గం. 10 లకు పూర్తిచేయబడి బ్రాహ్మణ వైష్ణవులకు విందుకావింపబడినది. శు. 13 బుధవారము శ్రీ గణేశ ఉద్వాసము జేయబడి జగత్యాల వైశ్య సోదరులందరికీ మరియు బీదసాదలకు విందుకావింపబడినది. అదేరోజు సాయంత్రము రథోత్సవ జలస్థాపనలు జరిగెను.

యోగముచే రోగములను పోగొట్టువారు

(ఒక విలేఖరి)

హనుమకొండ; 15 12-1344 ఫ.

డాక్టరు జి. యల్. ప్రసాదరావుగారు 4 నెలలక్రిందట హనుమకొండకు వచ్చినారు. వీరి యోగాభ్యాసముచే ఎటువంటి బీమారీలు ఉన్నను నివారణ యగుచున్నవి. అన్ని బీమారీలకు మందులులేకుండా నివారణ చేయుచున్నారు. పెద్దపెద్ద వారుకూడా వీరి యోగాభ్యాసము చేయుచున్నారు. వీరి మహత్తును చాలాగొప్పగా చెప్పుకొనుచున్నారు.

పోలీసు లాఠీచార్జి విచారణ ఫలితము

యువక శతావధానపు రెండవ దశ

(ప్రేక్షకుడు)

ఖమ్మం: 2.12.44 ఫ.

(ఆలస్యముగ చేరినది)

జగ్గయ్యపేట నివాసులును, శతావధానులునగు శ్రీమాన్ ముడుంబ వెంగళాచారిగారిని ఆహ్వానించి అధ్యక్షులుగా నియమించినారు. మంచినిపుణత్వముగా పూర్తిచేసినారు కవికూనలు తమశతావధానమును. శ్రీ డాక్టర్. వెంకటనారాయణ గుప్తగారి బంగళానుండి ఊరేగింపుకు బయలుదేరినారు. మోటారునందు నడుమ అధ్యక్షులవారును, ఇరుప్రక్కల కవికూనలును పూల హారములను ధరించి కూర్చొనియుండిరి. మ. రా. శ్రీ మాదిరాజు వెంకటేశ్వరరావుగారి ఇంటిముందరినుండి ఊరేగుచు అరవపల్లి వారి సత్రములో ప్రవేశించినారు. ప్రేక్షకులచే సత్రము క్రిక్కిరిసి పోయింది. పలువురు ఉపన్యసించిరి. శ్రీ అరవపల్లి సూర్యనారాయణగారు కవులకు బట్టలర్పించుకొనిరి. బ్ర. కలవకోలను సత్యనారాయణగారు రు. 116.0.0 సమర్పించుకొనిరి. జయజయ ధ్వనులమధ్య సభముగిసింది. శతావధానమును చేయించు విషయములో బ్ర. కలవకోలను సత్యనారాయణగారు పరిశ్రమ పడినారని చెప్పకతప్పదు.

మరిచితి

ఈ అవధానమునందు మొదటినుండి స్థానిక న్యాయవాద ప్రముఖులు పాల్గొనుటగాని, తమ ఉత్సాహమును జూపుటగాని జరిగియుండలేదట. దీనిని పలువురు పలువిధములగా భావించుచున్నారు. ఖమ్మమునకు ఇదేమిదశ పట్టిందోకాని, మైనరు పార్టీవారు ఏదోవొక కార్యమారంభించుటయు, కొన్ని విఘాతాలు తటస్థపడటము, ఏలాగో చివరకు జయప్రదముగా సాగియుటయు తటస్థపడుచున్నది.

పోలీసువారికిని శ్రీ. లక్ష్మీనారాయణ శర్మగారికిని జరిగిన తగాదానుగురించి శర్మగారు జనాబు పోలీసు మొహతిమీం సా॥ గారికి విన్నప పత్రము పంపుకొనుట, దానిపై జనాబు సర్కిల్ యినస్పెక్టర్ సా॥ గారు విచారించుట, పోలీసు కానిస్టేబుల్ శర్మను కొట్టినది నిజమేయని సాక్షులు జెప్పుట, కానిస్టేబుల్ కు వరంగల్ హెడ్ క్వార్టరుకు తబాదులా జరిగినదట.

వ్యవసాయశాఖ నాజిం ద్వారా

(ఒక విలేఖరి)

బచ్చన్నపేట: చ 12-12-44 ఫ.

కాలస్థితి

ఉత్తర కార్తినుండి ముసురుగా కురియు వర్షము పడుటలేదు. ఇందుచే చేనులు మంచిస్థితిలోకి వచ్చుచున్నవి. అటీకలుపు తీయుటకూడ మాని తమతమ చేనులపై మంచెలు వేయుచున్నారు.

రాకపోకలు

చ 10-12 తేదిన వ్యవసాయశాఖ నాజిం సా॥ ఈగ్రామమున జిల్లెళ్ళ రంబయ్యగారి చెరకుచేను మొదలగువాటిని పరిశీలించి తిరిగి చేర్యాల, సిద్దిపేటవైపు వెళ్ళి సాయంకాలము 4 గంటలకు తమ మోటారుకారుపైన వాపసు వెళ్ళియున్నారు.

చ 11-12 తేది ఉదయం అలిజనాబ్ నాయబు నాజిం పోస్టుగారు సిద్దిపేట, చేర్యాల పోస్టు ఆఫీసుల తనఖీ చేసుకొని తిరిగి 3 గం. లకు ఈ గ్రామము బ్రాంచి పోస్టుఆఫీసును పరిశీలించి అదే సమయములో మోటారుకారుపైన పోచన్నపేట, కొలనుపాక, ఆలేరుపోస్టు ఆఫీసుల తనఖీకై వెళ్ళియున్నారు.

అకాల మరణము

ఈ గ్రామమున చ.10-12-1344 ఫ. రాత్రి 10 గంటలవేళ ఒక తెనుగుబాలుడు బావివద్ద పరుండియుండగా ఒక సర్పము కుట్టెనట. అతడు అచ్చటినుండి గృహమునకు తేబడినవెంటనే ప్రాణము విడిచెను. ఉదయం పోలీసు జమాదారుగారు జనగాం పోలీసు స్టేషన్ హాజురు నుండివచ్చి పంచనామా అనంతరం ఉత్తరక్రియలకు ఆజ్ఞయిచ్చిపోయిరి.

నెల్లంగ ఆర్యసమాజ మందిరము పడగొట్టించుటలో తాలూక్దారు హద్దుమీరారంట

రక్షక న్యాయ శాఖా మంత్రి అభిప్రాయము

పడగొట్టించిన మందిరమును తిరిగి కట్టించవలెనని తీర్పు

సుమారు రెండు మాసముల క్రింద బీదరుజిల్లాలోని "నెల్లంగ"లోని ఆర్యసమాజ సంబంధమగు "అఖాడా" (వ్యాయామశాల)ను తాలుకుదారుగారు అక్రమమయినదని పడగొట్టించి ఆస్తి జప్తుచేసికొనిరి దానిపై సమాజమువారు ప్రభుత్వమువారికి మురాఫా చేయగా తీర్పు అయినది. దాని తెనుగు భాషాంతరము "వైదిక ఆర్య" పత్రికలోని ఉద్ధృతానుసరించి ఈ క్రింద ఇయ్యబడినది దీనిసారాంశము ౧. జప్తుచేసికొనిన ఆస్తి వెంటనే యజమానులకు అప్పగించవలెను (౨) సమాజ కార్యములు ఆచరణయం దుంచుకొనవచ్చును. (౩) తాలుక్దారు పడగొట్టించిన యింటిని మరల కట్టించి యియ్యవలయును- ——గో-ప-సం-

"ఈ మురాఫా అఖాడాల నిబంధనల 15వ దఫా ననుసరించి, 1344 ఫ. అమర్దాదు నెల 20వ తేదివాటి నల్లెంగ అఖాడా స్థానమును ధ్వంసించుటను, అఖాడా జప్తిచేయుటను నొసగబడిన అప్పీలు. తాలుక్దారుగారి ఆజ్ఞకు వ్యతిరేకముగా న్యాయ, రక్షక శాఖా కార్యదర్శుల సమక్షమున చేయ అయ్యెను. అఖాడా ప్రదేశమునందు మట్టిచే కట్టబడిన గోడలతోడను రేకులకప్పుతోను యొక సాయెబానా నిర్మింపబడెను. ఈయుభయపక్షములందు న్యాయ, రక్షక శాఖ కార్యదర్శుల అభిప్రాయముతో ముఖ్యముపై నే చర్చించుచున్నాను.

అఖాడా నిబంధనలయొక్క యుద్దేశ్యము ఉపన్యాసములు, కార్యక్రమము రాజకీయేతర మైనదిగా నుండి శరీర వ్యాయామము మొదలగు విధమున నడుపబడుచుండి విశ్వాసము కలుగజేయుటయే యైయున్నది తాలుక్దారుగారి అభిప్రాయమునందు నల్లెంగ అఖాడా రాజకీయేతరసంస్థ గాకుండెను. మొత్తము మీద అఖాడా కార్యనిర్వాహకులు 4వ దఫా (అ) ప్రకారము నిర్ణీతకాలమునందు దాని కొరకు దరఖాస్తు పెట్టలేదు (అఖాడా) రిజిష్టరుకొరకు దరఖాస్తు పంపబడినదని తెలుపబడెను. వారు దానిని నిరూపించుకొనజాలరు. ఒకవేళ అఖాడా కార్యనిర్వాహకులు నిజముగా నిబంధనల ననుసరించి దరఖాస్తు తెచ్చియుండెడివారో యీ పరిస్థితి ఉత్పన్నమై యుండకపోవును కావున తాలుక్దారుగారి విషయమున చర్యగైకొనుటలో న్యాయ మార్గము వహించి యుండిరి.

కాని వారు నిర్ణయించినట్లు అఖాడా నాయకులకు తాఖీదునిచ్చి ఆజ్ఞ నొసగుట తప్ప అంతకంటె ఎక్కువ చేయవలసినది లేకుండెను- ఈపరిస్థితియందు తాలుక్దారుగారి ఆజ్ఞయందు ప్రభుత్వమువారి పాలిసీ (విధానమును) గూర్చి యపోహగలుగుటకు అవకాశము గలదు-కావున దానిని రద్దుపరచుట ఆవశ్యకమయియున్నది-మరియు స్వాధీనపరచుకొనబడిన ఆస్తిని వెంటనే తిరిగియివ్వవలసియున్నది-

సమాజము యొక్క సామాన్య కార్యక్రమముతో అఖాడా నిబంధనలకెట్టి సంబంధము లేదు-అది ఆచరణయం దుండవలయును-

ఒకవేళ అఖాడాను ఆచరణయం దుంచదలచువారో దానిబాధ్యతగల వ్యక్తులు ప్రథమమున తత్సంబంధాధికారులకు అఖాడా నిబంధనలయం దుదహరింపబడిన ప్రకారము అఖాడా నడుపబడునని విశ్వాసము గలిగించి దానిని రిజిష్టరీచేయించుకొనుట విధ్యుక్త ధర్మమై యున్నది.

లోకల్ఫండు నియమావళి ననుసరించి సాయెబాను మొదలగువానిని తొలగించుట న్యాయమే ఏలయన దీనికొరకు యెట్టి ఆజ్ఞయు గైకొనలేదు.

కాని అఖాడాల ననుసరించి యొసగబడిన ఆజ్ఞయందే దీని విషయమును గూడ చర్య గైకొనదగినట్టి వ్యవహారము కాదు-

పోలీసుశాఖవారి కెట్టి అభ్యంతరము లేకుండెనేని స్థానికాధికారుల సహాయమున మట్టిగోడలతోను, రేకులకప్పుతోను సాయెబానుల నిర్మించవలయును

మురాఫా దరఖాస్తునందెట్టి ప్రస్తావన లేకున్నను, సాయెబాను మొదలగువానిని తొలగించునపుడు "హానకుండను" ధ్వంసము చేయబడెనని తెలుపబడెను. ఈవిధముగా దీనిని అవమానపరచబడెనని విన్నవించుకొనబడెను తాలుక్దారుగారట్టి యాజ్ఞ నేదియు నొసగలేదు

పవిత్రపుస్తకము అవమానం గావించుట (తాలుక్దారు) యుద్దేశ్యంగాదని సంపూర్ణముగా గోచరించుచున్నది-

నిజముగా యేఅధికారిగాని యట్టికార్యము చేయదగినవాడు కాడని స్పష్టమగును కాని ఆచరణలోని లేదు.

మురాఫాచేసినవారు యీ ప్రదేశం మతశాఖవారి ఉపయోగమునకై కొనియుండెనట్లు ప్రార్థనామందిరముల నిర్వచనలోనికి వచ్చునను విషయమునకు వ్యతిరేకించుచున్నారు- జరిగినదంతయు విషయము తెలియకుండుటచే జరిగెనని తెలియుచున్నది-

పైనుదహరించిన హేతువుల ప్రకారము మురాఫా అంగీకరించబడుచున్నదని రక్షకశాఖ మంత్రిగారు ఆజ్ఞనొసగిరి.

సంతకము: నవాబుజాఫరజంగు బహదూరు
రక్షక, న్యాయ, శాఖల కార్యదర్శి.

రైల్వేస్టేషను పనివారల హత్యాల్

జిల్లా పోలీసుల రక్షణము

(విలేఖరి)

ఆసిఫాబాదు, 17-12-1344 ఫ.

బెల్లంపల్లి, రెబిని ఆసిఫాబాద రోడ్డుమొదలగు రైల్వేస్టేషనులపనివారు హరతాళము చేయుచున్నారనివిని జిల్లాపోలీసులందరిని ఆయా స్టేషనులపైబంపి పోలీసుఆఫీసర్లు బాగుగా యింతెజాం ఉంచినారని తెలియుచున్నది.

బురదత్రోవలో దిగబడి చచ్చుట

ఆసిఫాబాదకు 15మైళ్ళదూరంబున నంబాలయను నొకగ్రామముగలదు. అచట ప్రతిసంవత్సరము వర్షాకాలంబున అధికముగా బురదయుండును. త్రోవలలో మోకాళ్ళవరకు దిగబడుట మరియు చచ్చుటయుగూడ ఏర్పడును. ఈ సంవత్సరము రెండు రోజులు మొదలు ఒకగుర్రము అత్యంత త్రోవనడచుచుండ నొకబురదగుంటలో దిగబడెను. పైకివచ్చుటకది యెంతయత్నముచేయబోయినది యంతకు దిగబడిపోయెను కుదకు పూర్తిగా దిగబడనిదేమి యాశ్చర్యమని సమీపమునకు పోకమునుపే యాతట్టు ప్రాణములబాసెను.

(౧౧వ పేజి చూడుడు)

హైదరాబాదు పురపాలక సంఘాధ్యక్షుని అధికారములు

౧౩౪౦ ఫసలీ పురపాలక సంఘ శాసనములోని ౩౦వదఫా ననుసరించి హైదరాబాదు పురపాలక సంఘాధ్యక్షునికి కొన్ని గొప్ప అధికారము లీయబడినవి. ఇప్పుడు యెవడైనను సభ్యుడు ఒకతీర్మానమును గాని, లేక మరియే విధమైనట్టి ప్రతిపాదనను గాని సభలో చర్చకు పెట్టదలచెనను కొనుడు. ఆతీర్మానము లేక ప్రతిపాదన, లేక అందులోని యేమాటగాని, వాక్యముగాని సభలోని యెవరికేని అవమానకరముగ నున్నదనిగాని, సభలో సామరస్యమునకు భంగకరముగ నున్నదనిగాని అధ్యక్షునికితోచినచో అధ్యక్షుడు ఆమాటలను, లేక వాక్యములను, లేక పూర్తి ప్రతిపాదనను తీసివేయవచ్చును, మార్చవచ్చును, లేదా త్రోసివేయవచ్చును. ఇదేవిధముగ ఆక్షేపణీయమైనట్టి యే ప్రతిపాదనముగాని సభ్యుడెవడేని సభలో గావించినపుడు అధ్యక్షుడు సభవారి అనుమతితో పైజెప్పిన మార్గములలో యేఒకదానిని గాని అవలంబించవచ్చును. ఎవడైనను సభ్యుని యొక్క ప్రవర్తన సభలో సరిగలేదని తోచినచో అధ్యక్షుడు అతనిని సభనుండి వెళ్లిపొమ్మని చెప్పవచ్చును. మరల పక్షము రోజులలోగా ఆసభ్యుడే అవిధముగ ప్రవర్తించినచో అధ్యక్షుడు అతనిని మరల ౧౫ రోజులవరకు సభకు హాజరుకాకుండ చేయవచ్చును.

సొమ్ములకై బాలికను చంపుట

(హైకోర్టులో)

గత బుధవారమునాడు హైదరాబాదు హైకోర్టులో న్యాయమూర్తులగు రాజాబహదర్ రాయవిశ్వేశ్వర్ నాథ్ గారును, నవాబ్ ముసాహిబ్ జంగ్ బహదర్ గారును ఒకమురాఫావిషయములో తీర్పుజెప్పిరి.

విషయమేమనగా ౧౩౫౩ ఫ. ఖుర్దాద్ ౨౬ తేది నల్లగొండజిల్లాలో మిరియాలగూడెం తాలూకాకుచెందిన వెంకయ్య ఒకచిన్నబాలికను, సొమ్ములను వలచుకొని, గొంతుపిసికిచంపి, శవమునుఒకబావిలో పడవేసిపోయెనట. తర్వాత వెంకయ్య బంగారునగలును నొకదానినిఅమ్మెనట. మొదట గౌరవసెషన్సు జడ్జి అగు పింగిలి వెంకట్రామారెడ్డిగారు మొదట యీ నేరమును విచారణచేసి, హత్యచేసిన నేరము యెవరిపైన గాని రుజువు కాలేదని తీర్మానించిరి. కాని వెంకయ్యపై దొంగతనము చేసిన నేరము రుజువయ్యెనని అతనికి రెండేండ్ల కఠిన కారాగారవాసము విధించిరి. దానిపై ప్రస్తుతపు మురాఫా వచ్చెను.

న్యాయమూర్తులు సాక్ష్యమునంతయు పరిశీలించి నాగమ్మమీద నేరము రుజువు కాలేదని తలచిరి. వెంకయ్యపై హత్యాపరాధము రుజువైనదనితలచి యావజ్జీవపు ఖైదు విధించిరి.

ఖయూమ్ గారి వుద్యోగకాలము పొడిగించుట

వీరి యుద్యోగము ౧ దైమునుండి ౩౦ ఆబాన్ ౧౩౫౪ ఫ. వరకు పొడిగించబడినదనియు, అకాలము పూర్తియగువరకు వీరు తాత్కాలికముగా మాల్గుజారి (అదనపు) మోతమముగా పనిచేయుచుండవలయుననియు మ. ఘ. వ. ప్రభువుగారు ఫర్మానుద్వారా శాసించియున్నారు. వీరిసెలవులోన ఖ్వాజా సయ్యిదుద్దీన్ సాహెబు ౧ దై ౧౩౫౪ ఫ. నుండి మా. గులాంమహమూద్ సాహెబు ఖురేషి గారు పనిచేసెదరు.

జీవములను బాధించువారు

పోలీసులకు నగర కొత్వాలుగారి ఆజ్ఞ

జీవములను బాధించకుండ నిషేధించు శాసనమొకటి యున్నను, ముసలివి, కుంటివిఅయిన పశువులు జట్కాలకును యితరములగు బండ్లకును కట్టబడుచున్నవని తెలియుటచే నగర రక్షక శాఖాధ్యక్షుడు నవాబ్ రహమత్ యార్ జంగ్ గారు అట్టివారిని కఠినముగా పట్టుకొని సదరు శాసనము ప్రకారము వారలయెడ చర్యగైకొనవలయునని పోలీసులకు గట్టిగా ఉత్తరువుగావించినారు.

ప్రభువుగారి జన్మదినోత్సవము

నైజాం రైల్వే పనివారల తరఫున సికింద్రాబాదు జంక్షన్‌హాలులో యీరోజు సాయంకాలము మ. ఘ. వ. నిజాం ప్రభువుగారి జన్మదినోత్సవము జరుపబడును. ప్రొఫెసర్ సయ్యద్ అబ్దుల్ మజీద్ సిద్దీకి, యం. ఏ., యల్ యల్. బి. గారు ఉపన్యాస మిత్తురు.

రజతోత్సవోపసంఘ సమావేశము

ఇది బాగేఅమ్మా (ఇనుపబంగళా) లో గత శుక్రవారము సాయంకాలము ౩½ గంటలకు నవాబ్ అలీనవాజ్ జంగ్ బహదర్ గారి అధ్యక్షతన జరిగెను. రజతోత్సవపు యేర్పాట్ల విషయమై ఆలోచించబడెను.

శివరాత్రి ఉత్సవము

కాచీగూడెములోని మహాకాళి దేవాలయములో ఈ యుత్సవము ఎప్పటివలె 22ఆబాన్ నుండి 1 అజూరువరకు జరుగును. భక్తవరులువచ్చి దర్శన తీర్థప్రసాదముల పొందవచ్చును.

నగరమునుండి వెడలి పొమ్మని హుకుము

గౌ. రెసిడెంటుగారి కార్యదర్శి, జే. ఎస్. థామసుగారి వద్దినుండి 26 సెప్టెంబరు నాడు శ్రీయుత తాతాచారిగారికి వచ్చిన హుకుములో నిట్లున్నదని "దకను న్యూసు" వార్తమూఫీరదినపత్రిక (23-12-44) లో తెలుపబడినది:-

ఇండియా ప్రభుత్వమువారియొక్క పరదేశీయ రాజ్యాంగ శాఖవారి 1-496 నిషాన్ 3 నవంబరు 1926 తారీఖుగలట్టినియమములలోని 1 నియమము ననుసరించి గౌ. రెసిడెంటుగారు ఈప్రకారము ఆజ్ఞాపించుచున్నారు. ఈ నియమములకు "హైదరాబాదు రెసిడెన్సీ ఆలీవారి దేశములో బ్రిటిషు ప్రభుత్వమువారి కప్పగించబడిన ప్రాంతములలోని అయోగ్యులగువారిని నగరమునుండి వెడలగొట్టుటకు ఏర్పడిన నియమములు" అనిపేరు.

మిస్టర్ తాతాచారి బి. ఏ. బి. ఎల్. సికింద్రాబాదు న్యాయవాదు బ్రిటిషు ప్రభుత్వమువారి కప్పగింపబడిన ప్రాంతమునుండి బయటికి పంపివేయబడుచున్నారు. డిస్ట్రిక్టు మేజస్ట్రేటుకు హుకుము ఇచ్చుట ఏమనగా, ఈ హుకుమును తాతాచారిగారికి అందచేయవలయును. దీనితో ఈహుకుముయొక్క నకలు ఒకటి వ్రాతపూర్వకమైన నోటీసు సహా పంపబడుచున్నది. దానిలో వారిని ఆజ్ఞాపించునదేమనగా, వారునోటీసులో వివరించబడియున్నంతకాలము వరకు ఈ ప్రాంతములకు బయట ఉండవలయును. గౌ. రెసిడెంటుగారి కార్యదర్శిగారివద్ద వ్రాతపూర్వకమైన సెలవుపొందనిది ఈ ప్రాంతములలోనికి తిరిగిరాకూడదు.

పురపాలక సంఘసభ

26 ఆబాన్ బుధవారమునాడు ఉదయము ౧౦. ౼॥వేళ ఈసభ జరుగును.

మలకపేటలో పెరేడు


22 ఆబాన్ నాడు ఉదయమున ౯ గంటలకు మ. ఘ. వ. ప్రభువుగారి జన్మోత్సవ సందర్భమున సర్ఫఖాసు సంబంధమైన మొదటి బటాలియను (సైన్యము) యొక్క విన్యాసము ప్రదర్శింపబడినది. అప్పటి తోరణాలంకరణము మొదలైనవి మనోహరములుగ నుండెను. ౯ గంటలవేళకు ప్రభువుగారు రాకుమారులతోను కోడండ్రగు రాకుమారితలతోను దయచేసిరి. గొప్పగొప్ప అధికారులందరు వచ్చియుండిరి. ప్రభువుగారి ధ్వజము ఎత్తబడెను. తరువాత ఏడుఏడు తోపులచొప్పున మూడుసార్లు మొత్తము 21 తోపులతో సలామి యియ్యబడెను. అధికారులందరు సలామి ఇచ్చి తమ విధేయత ప్రకటించిరి. సేనలపక్షమున వినతిపత్రము సమర్పింపబడెను. ప్రభువుగారికి ఆయురారోగ్య ఐశ్వర్యములు కలుగునట్లును, రాకుమారులను రాకుమారితలను ఈశ్వరుడు సుఖముగానుంచులకును ప్రార్థింపబడుచు విశ్వాసము ప్రకటింపబడెను. దీనికి మ. ఘ. వ. ప్రభువుగారు తమసంతోషమును ప్రకటించిరి. తరువాత అరబీభాషలో ప్రార్థనావచనములు పలుకబడినవి. తరువాత మరల ప్రభువుగారిని ఆశీర్వదించుచు ఉర్దూలో గీతముపాడబడెను. తదనంతరము అల్పాహారములు జరిగెను. 10 గంటలవేళ ఉత్సవము సమాప్తియైనది.

రజతోత్సవసంచిక

మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవసందర్భమున ఉస్మానియా విశ్వవిద్యాలయమువారు "ముజల్లా" (Mogazine) యొక్క ప్రత్యేక సంచిక వెలువరచు ఏర్పాటులు జరుగుచున్నవి.

"ఉస్మానియుల రేడియో"

"ఉస్మానియులు" 20 ఆబాన్ నాడు డియోలో రాత్రి ౭ గంటలకు తమ గానకళా కౌశలమును ప్రదర్శించిరి.



గోలకొండ పత్రిక

యువ సం. ఆశ్వయుజ శు. ౩

సోమవారము

ప్రభువుగారి జన్మదినోత్సవము

ఈరోజు మన రాష్ట్రమందంతటను మహ. ఘ. హె. మన సప్తమ నిజాం ప్రభువు అగు నవాబ్ సర్ మీర్ ఉస్మానలీఖాన్ బహదర్, జి. సి. యస్. ఐ. గారి జన్మదినోత్సవము జరుపబడగలదు. ఈ ఉత్సవమును ప్రభుత్వాధికారులును, యితరులును తమ తమ క్రమప్రకారము జరుపుచుందురు. కాని అందరునూ యీసందర్భమున సమానముగా గమనించదగిన అంశము ఒకటి చేతను గమనింపబడినట్లు తోచదు. ఆ అంశము యీయుత్సవము జరుపునపుడు ఎంత పవిత్రముగా జరిపిన నది అంత మనకున్నతికి సాధనముగ నుండగలదు.

నేటి కాలము నందు కడ ప్రభువుగానుండు కొన్ని రాజ్యముల యందు సాధారణముగా ప్రభువుయొక్క గుణములు ప్రజల ప్రశంసకు పాత్రములు గాకుండుట, ప్రజలు ఆ ప్రభువు నందు గౌరవము లేనివారైయున్నారు. ఆ ప్రభువు జన్మదినోత్సవములను ఆచరించుటకు ప్రజలు ఉత్సాహులై యుండక, భయముతో నాచరింతురు. మన రాష్ట్రములో నట్లు కాదు. మన ప్రభువుగారి జన్మదినోత్సవమును జరుపునపుడు మన దృష్టిని కేంద్రీకరించుటకు తగిన గొప్పగుణములు మన ప్రభువుగారి యందు గలవు. ఇట్టి గుణములనుస్మరించి, అభినందించి, మనము అట్టి గుణముల సహాయముతో మన రాష్ట్రముయొక్క యితోధికాభివృద్ధికి ఉత్సాహించుటచేతనే నిజముగా ప్రభువర్యుని సంతోషపెట్టిన వారమగుదుము. ఈరోజు పలుచోట్ల సభలుగావించి జనులందరికిని యీ గుణముల గొప్పతనమును ప్రశంసించవలెను.

ఆ గుణములేవి? మొదటిది దుస్తులలో సామాన్యత్వము. భారతదేశమందలి సంస్థానములన్నిటిలోను మేటి సంస్థానమనిపించుకొను మన రాష్ట్రమునకు ప్రభువుగానుండు వారివేషము ఎంతో నెలగలదిగను, ఆడంబరముగను నుండునని అందరును తలంతురో అంత ఆడంబరము మహ. ఘ. హె. నిజాం ప్రభువుగారి దుస్తులయందు లేదు. ప్రభువర్యుని కిష్టమైనచో అటువంటి దుస్తులకు కొదువయా? ఏ తమాత్రము నులేదు. మరియేమనగా మన ప్రభువుగారికి అట్టి యాడంబరము లుట్టవు. ఆడంబరమైన దుస్తులు లేకున్నను వారి మహాభువర్చస్సు నందలి రాజసీకి యేమాత్రమైనను లోపమున్నదా? లేదు. కావున నిజమైన గొప్పతనము, కళలేనివానికే దుస్తుల అలంకారముతో ఆలోపమును దీర్చుటకు యత్నము అనుసారము ... మన ప్రభువుగారు నేర్పుచున్నారు.

అనేక దేశీయ సంస్థానాధిపతులవలె మన ప్రభువుగారు విదేశపర్యటనములకై ద్రవ్యము [illegible] ఖర్చుచేయుటలేదు. కొన్ని సంస్థానముల ప్రజలు తమ అధిపతులు విదేశములలో యెక్కువకాలము గడుపుచుండుటకు యేఖర్చు అవసరమో అదంతయు భరించవలసినవారై దుఃఖించుచుందురు. ఆ రాజ్యముల ప్రభువులు మన ప్రభువుగారిననుసరించిన ఎంతో ప్రజానురాగపాత్రులగుదురుగదా? మన ప్రజలకు కష్టము కలిగించరాదను నొక పవిత్రాశయమును మనరాజదర్శ్యమును స్వసుఖమునకుమాత్రము విదేశీయములలో ఖర్చుపెట్టరాదను దేశభక్తి యిందుచే సూచితములైనవి.

రెండవది యేమన, మతమనునది విశ్వప్రేమకు ఆటంకముగ నుండదని ప్రభువుగారు సర్వమత సమదర్శనమును గూర్చి యిచ్చిన ఫర్మాను సూచించుచున్నది. ప్రభువుగారు ఇస్లాం మతావలంబులు. కాని వారు తమ సొంతవిషయములందు తప్ప యితరప్రజా సంబంధములగు వ్యవహారములలో యెవరే మతస్థులైనను వారందరియెడను తమకు సమానమయిన అనురాగముగలదని ఆ ఫర్మానులో ప్రకటించియున్నారు. ఇదే విధముగ ప్రతిప్రభుత్వాధికారియు, ప్రతి వ్యక్తియు తన సొంతవిషయములో మాత్రము తాను ప్రత్యేకముగ అవలంబించిన మతమును గౌరవించుచు యితరజనులతో సంబంధవ్యవహారము లయందు తన మతవ్యక్తిత్వమును మరచి తానును తన పొరుగువారివలెనె ఒకమానవమాత్రుడనను ఉదారాశయమునలవరచుకొన్నచో భారతదేశమందలి నేటి మతకలహములకు యేమాత్రము అవకాశము లేకయుండెడిదిగదా! ఈ విషయములో మన ప్రభువర్యుని ఫర్మాను సూచించు సూత్రమును మన రాష్ట్రములకన్న యితర భారతీయులు మెచ్చి పరిగ్రహించి అభ్యాసము చేసికొనవలసియున్నది. ప్రభువర్యుని జన్మదినోత్సవసమయమునందు యీ అంశము యొక్క గొప్పతనమును అందరికిని బోధించుటకు యత్నములు చేయవలెను.

నిజాం ప్రభువర్యునియందు మనము చూచి మెచ్చుకొని ఆచరణయందుంచుటకు యత్నించవలసిన గొప్పగుణములలో మరియొకటి పరిపాలనలో ప్రజలకు బాధ్యతను అప్పగించు మనోరథము. ఈ విషయమై మన ప్రభువుగారిదివరకే ప్రజాప్రతినిధులకు శాసననిర్మాణాధికారమును సంపూర్ణముగ నిచ్చుటకు తగిన రాజ్యాంగమును నిర్మించవలసినదని ఆజ్ఞాపించియున్నారు. దీనికై చిరకాలముగా జరుగుచున్న ఆలోచనల ఫలితము ప్రభువర్యుని రజతోత్సవసందర్భమున కనిపించగలదు. ఇపుడు చెప్పదలచిన దేమనగా, ప్రభువుగారి యీ ఆశయముయొక్క గూఢార్థము జనులు వారి జన్మదినోత్సవసందర్భమున అదియొక పవిత్రకృత్యము గా దలంచి, తెలిసికొనుటకు యత్నించుటయు, ప్రభువర్యుడు యియ్యదలచిన బాధ్యతకు అర్హతను సంపాదించుటకు తీర్మానించుటయు చాల యుక్తమైన కార్యక్రమము.

ఇంతేగాక ప్రభువుగారు దీనప్రజల కష్టములను బాపుటకై వెట్టిచాకిరి ఫర్మానును, ముల్కీలకే ఉద్యోగముల నీయవలెనను ఫర్మాను మొదలగు అనేకములైన యితర ఫర్మానులనుకూడ ప్రసాదించియున్నారు. ప్రభువుగారి జన్మోత్సవసందర్భమునను, వారి పరిపాలనా ప్రారంభోత్సవ సందర్భమునను అధికారులును, నాయకులును సభలనుసమావేశపరచి ప్రభువుగారికి అతిప్రియములగు ఆదినములకు పైజెప్పిన ఫర్మానుల అర్థమును, వాటిఉపయోగవిధమును తెలియజెప్పుట పవిత్రమైనకృత్యము.

ఇట్టిప్రభువుగారికి దీర్ఘాయురారోగ్యములనొసంగి, వారివలన ప్రజలందరును ఇతోధికసుఖములబడయునట్లు ప్రసాదించుగాకయని భగవంతుని ప్రార్థించుచున్నాము.

సికిందరాబాదు న్యాయవాదిని బయటకు పంపుట

సికింద్రాబాదులో జరిగిన మతకలహముల పరిణామముగా, అచ్చటి ప్రముఖుడగు న్యాయవాది, తాతాచారి బి. ఏ. ఎల్ ఎల్ బి గారు నగరమునుండి బయట కంపబడినారనియు, వారికి హుకుము అందినవెంటనే [illegible] రాత్రి [illegible] వదలవలెననియు, [illegible] ఉదయమున వారు నిజాంరాష్ట్రమునుండి బయటకు వెళ్లిరనియు "దక్కన్ న్యూసు" ఏజన్సీని ఉల్లేఖించుచు రహబరెదక్కన్ పత్రిక వ్రాసినది.

సబ్ అసిస్టెంటు సర్జను ఆత్మహత్య

కారణము యింకను నిర్ణయింపబడలేదు

ఇటీవలలో వరంగల్ జిల్లాయందు బాగాత్ ప్రాంతపు సర్కిల్ యిన్స్పెక్టరుగనుండి, యిప్పుడు అపరాధపరిశోధకశాఖలో యిన్స్పెక్టరుగానున్న సర్దార్ అలీగారి సతి ఆమె యింటిలో స్పృహ తప్పిపడియుండగా, సర్దార్ అలీగారు ఆమెను అఫ్జల్ గంజ్ ఆస్పత్రికి తీసికొనిపోయిరి. అక్కడ ఎంత యత్నించినను ఫలము లేక ఆమె మరణించెను. ఈవిషయమై పంచునామా చేసినప్పుడు, సర్దార్ అలీగారు ఆమె కొంతకాలము నుండి తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుచుండెననియు, ఆబాధనసహించలేక చావవలెనని ఆమె నల్లమందు మింగియుండవచ్చుననియు చెప్పిరి. శవపరీక్ష చేసినతర్వాత శవము రక్తసంబంధీకుల కప్పగించబడెను. కొరోనరుగారింకను పోలీసువారికి తనరిపోర్టును పంపలేదట.

ఆంధ్రజన కేంద్ర సంఘము

కార్యకారిణీ సభ

(విశేషములు)

23 అబాన్ 1344 ఫ. గురువారము నాడు సాయంత్రము 5 గంటలవేళ శ్రీయుత బూర్గుల రామకృష్ణారావు బి.ఏ. ఎల్ఎల్.బి గారి భవనమున (సుల్తానుబజారు) ఈసభ సమావేశమైనది. శ్రీయుత పుల్జాల వేంకట రంగారావుగారు (కేంద్రసంఘాధ్యక్షుడు) కార్యభారముల వలన నల్లగొండనుండి రాజాలక తమవిచారము తెలుపుచు లేఖ వ్రాసిరి. కనుక శ్రీయుత సురవరము ప్రతాపరెడ్డి బి.ఏ.బి.ఎల్. గారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులు కాక ఈ క్రింది సభాసదులు వచ్చియుండిరి.

1. శ్రీ. బూ. రామకృష్ణారావుగారు బి. ఏ. ఎల్ ఎల్. బి
2. ,, మి. లక్ష్మీనరసయ్యగారు
3. ,, కె. వేంకటచలముగారు బి. ఏ.
4. ,, అరిగె రామస్వామిగారు
5. ,, కొండా వెంకటరంగారెడ్డిగారు
6. ,, మందుముల రామచంద్ర రావుగారు } కార్యదర్శులు.
7. ,, మా. హనుమంతరావుగారు }

వీరుగాక, శ్రీయుతులు వేంకటరామయ్య బి ఏ (గోలకొండ పత్రిక సహాయ సంపాదకులు), భాగ్యము నరసింహ రంగారావు, [illegible] కృష్ణశర్మగారలుకూడ అభిమాన పూర్వకముగా సభనలంకరించిరి.

1. గత కార్యకారిణీసభాచర్య చదివి అంగీకరింపబడినది.
2. ఆహ్వానసంఘము (వరంగల్లు) యొక్క ప్రధాన కార్యదర్శిగారు వ్రాసిన లేఖ (14-12-44 ఫ.) యును, 12-12-44 నాటి ఆహ్వాన సంఘముయొక్క తీర్మానములునుచదివి ఆలోచింపబడినవి.
3. చతుర్థాంధ్ర మహాసభ జరుగవలసిన తారీఖుల విషయమునను, అధ్యక్షుల యెన్నిక విషయమునను ఆహ్వాన సంఘము వారి నిర్ణయములకు ఈ కార్యకారిణీ సభవారు తమఅభ్యంతరము చెప్పదలచుకొనలేదనియు, ఈవిషయములందువారికే వివేచనాధికారము నిచ్చుచున్నారనియు తీర్మానింపబడినది. అధ్యక్షమహాశయునకు వందనములతో సభముగిసెను.


రాకపోకలు

మదరాసు రాజధానియొక్క గవర్నరుగారి సతీమణి హైద్రాబాదునకు వచ్చియున్నారు. ఆమె గత గురువారమునాడు ఫలక్నుమా భవనమును చూచినదట.

ఉస్మానియా విశ్వవిద్యాలయముయొక్క ప్రోవైస్ ఛాన్సలరు అగు డాక్టర్ ఏ ఎస్ [illegible] గారు గతసెలవులలో [illegible] హైద్రాబాదుకు చేరినారు. [illegible] వారికి [illegible] ఉస్మానియా విశ్వవిద్యాలయపు [illegible] చేయబడినది.

ఖైదీ ఆత్మహత్య గావించుకొనుట

రాయచూరు నివాసియు, [illegible] చేసినందుకై హైద్రాబాదునగరమునందలి సెంట్రల్ జైలులో శిక్ష ననుభవించుచున్న వాడును అగు [illegible] యను 25సంవత్సరముల ఖైదీయొక్క శరీరము [illegible] గదిలో వ్రేలాడుచుండెను. [illegible] శవముమాత్రమే. అతడాత్మహత్య గావించుకొని యుండవచ్చునని అనుకొనిరి.



హిందూ దేశ చరిత్రలో సాంఘిక వైరములను పురికొల్పు భాగములు

అఖిలభారత దేశమునకు ఏకవిధమైన చరిత్రల అవసరము

సికింద్రాబాదు ఉపాధ్యాయులసంఘ వార్షికోత్సవములో ఉపన్యాసములు

సికింద్రాబాదు ఉపాధ్యాయ సంఘముయొక్క మూడవవార్షికోత్సవము గత శనివారము ఉదయము సికింద్రాబాదు సెయింట్ పాట్రిక్స్ హాలులో ప్రారంభమయ్యెను. హైద్రాబాదునుండియు, యితరస్థలములనుండియు పలువురుప్రతినిధులువచ్చిరి. ప్రార్థనానంతరము ఆహ్వాన సంఘాధ్యక్షుడగు వెస్లీ హైస్కూలు ప్రిన్సిపాలుగారు స్వాగతోపన్యాసమిచ్చిరి. పిమ్మట రెసిడెంటుగారు స్వయముగా రాజాలక సభాకార్యక్రమమునకు విజయముకోరుచుపంపిన సందేశము చదువబడెను. కార్యదర్శి నివేదిక చదివినతర్వాత అధ్యక్షస్థానమును ఫరిదున్జీ రుస్తుంజీ సతీమణి అలంకరించి ప్రారంభోపన్యాసమొసంగెను.

ఉపాధ్యాయులు తమవిధిని నిర్వహించునపుడు చురుకైన పరిశోధనాదృష్టిని ఉపయోగించివిద్యార్థులకు నేర్పుటయందున్నంచుటలో తామే క్రొత్త విషయములను నేర్చుకొనవలసినవిగలవను ఔత్సుక్యముతో పనిచేయవలెననియు యింత అకర్మప్రాయముగ పనిచేయుటకు ఉపాధ్యాయులకు తమభుక్తికిని, కుటుంబపోషణకును, తమబిడ్డలవిద్యకును తగినంత ఆదాయము అవసరమనియు—ఇంతవరకున్న విద్యావిధానముచే నిరుద్యోగులసంఖ్య యెక్కువగుటజూచి పారిశ్రామిక, సాంకేతిక, వృత్తివిద్యల వైపు యెక్కువమందిని ఆకర్షించుట అవసరమని గొప్ప గొప్పవారు తలచుచున్నారుగాని. యిప్పుడు నేర్చున్నవారు మరికొంతకాలమునకు లేనందువలనా అప్పటికాలమునుబట్టి క్రొత్త జీవనములను కైకొనుటకు సిద్ధముగా ... కాలము యీవిద్యోగము స్థిరముగా సమసిపోదనియుచెప్పి యిట్లు వాక్రుచ్చిరి:

బళ్లలో మతవిద్యను నేర్పుట నాకెంతమాత్రమును గిట్టదు. తల్లిదండ్రులు మతవిద్య గోరుచో ప్రత్యేకమైన యేర్పాట్లను గావించుకొనవచ్చును. భారతదేశపు నేటి పరిస్థితులను బట్టి గానాకు మండిలోగాని యుండదు. అన్నితెగల విద్యార్థులకును శాస్త్రాదికములననుసరించి నైతిక శిక్షణము (మారల్ ట్రెయినింగ్) నొసంగుటఅత్యవసరమని తోచుచున్నది. భగవంతుడు, ఎవరెన్ని పేరులతో పిలిచినను, ఒకడేననియు, నీతులవంటివిగాని ప్రతిపాదింపబడిన మూలధర్మము లొకటేననియు ప్రతిబాలుని మనస్సునకు పట్టునట్లు చేయవలెను. బళ్ళలో యిట్టిశిక్షణ మొసంగు విషయమున ప్రత్యేక శ్రద్ధ వహించినచో గాని యిప్పుడుండు భయంకర సాంఘిక వైర పిశాచమును మనము హతము చేయజాలము. కురానులో ప్రతిపాదింపబడిన నీతులు గీత, బైబిలు, జెండ్ అవెస్తాలలో ప్రతిపాదింపబడిన నీతులకంటె భిన్నములా? ఈగ్రంథము లన్నిటినుండి నీతులను సేకరించి బాలుర కందరకి నేర్పించవచ్చును. మనమసలివారి మరంతము చేయుమరను అకరయే లేదు. మనమైనను సరియైన విద్యచే భారత దేశీ యైకమత్యమునకు పునాదివేసెదము గాక! వివిధమత గ్రంథములను చదువుట ద్వారానేగాక ఆయామతస్థులవలన విషయములను గ్రహించి ఒక మతమును యింకొక మతముతో పోల్చి తత్వమును గ్రహించుట ఉపాధ్యాయులకు చాల అవసరము.”

తర్వాత మెకన్జీగారిసీమ పై హైద్రాబాదు స్త్రీలసంఘము అధికారులిచ్చిన సాక్ష్యమును తెలియజేయుచు, 8వ తరగతివరకు మాతృభాషలో విద్యబోధింపబడవలెననియు, మాతృభాషయనగా విద్యార్థియొక్క సొంతభాషయనియు, ఉర్దూగాని యింగ్లీషుగాని 2వ లేక 3వ తరగతిమొదలు నిర్బంధముగ నేర్పబడవచ్చుననియు, కాలేజీలోగాని 6 వ తరగతినుంచిగాని యీరెండవభాషలో విద్య నేర్పబడవచ్చుననియు, మాతృభాష అపుడు నిర్బంధభాష కావచ్చుననియు సాక్ష్యమీయబడెనని చెప్పిరి.

నైజాం కాలేజీ, యితరవిశ్వవిద్యాలయముల కనుబంధములగు కాలేజీలు, స్కూళ్లుఉండువిషయము ప్రస్తుతపరిస్థితులలో మరికొంతకాలము అవిఉండుట అవసరమని సాక్ష్యమీయబడెనట.

తుదకు ఆమె స్త్రీవిద్య యొక్క అవసరమునియు, మరికొంతకాలములో స్త్రీలలో విద్యావంతుల సంఖ్య పురుషులవిద్యాసంఖ్య దశవరకు వచ్చుటకై యెక్కువకృషి స్త్రీవిద్యపై చేయవలెననియు, అధమపక్షము ప్రాథమికతరగతులలోనైన బాలబాలికలకు కలిపి చదువుచెప్పవలెననియు, 11 యేండ్లతర్వాత సాధారణముగా యీదేశబాలికలు వివాహితలగుదురు గావున అక్కడినుంచి వివాహితలకు గృహనిర్వహణ విషయములతోపాటు కొద్దిగా యితరవిషయముల నేర్పునట్టి ఒక కాలేజి అవసరమనియు చెప్పెను.

నేటిచరిత్ర గ్రంథములలో లోపములు

అధ్యక్షోపన్యాసమైన పిమ్మట నిజాం కాలేజిలో చరిత్రాచార్యులగు ప్రొఫెసర్ శివగూరి హనుమంతరావుగారు “చరిత్రాధ్యాపనము” అనువిషయమునుగూర్చి మంచిఉపన్యాసము చేసిరి. వారు వెల్లడించినవిషయములందు కొన్ని సామాన్యపత్రికాపాఠకులకు రుచిగానుండనివి—అనగా ప్రత్యేకముగ చరిత్రాధ్యాపకులుమాత్రమే ఆలోచింపకోవలసినవి— వదలి సార్వజనిక సామాన్యమునకు అభిరుచిగల విషయములిట తెలుపబడుచున్నవి.

జాతిసమితికి అనుబంధముగా నానాదేశవిజ్ఞాన సహకారోపసంఘమని ఒక సంస్థగలదు. ఈసంస్థయొక్క సమావేశములలో ప్రపంచపు మేటిపండితులు కొందరు 19 వ శతాబ్దము యొక్క పశ్చిమార్థమునుండి యూరపులో వివిధదేశములందు వ్రాయబడిన చరిత్రలందువివిధదేశములమధ్య వైరమునుపెంచుటకు అధికముగ తోడ్పడినవను అభిప్రాయమును వెల్లడిచేసినారు. హనుమంతరావుగారు ఆవిషయమును సభవారి దృష్టికి దెచ్చిరి. అసంఖ్యాకమైన పలుతీర్మానములలో నొకటి నానాజాతులమధ్య సామరస్యమునకు భంగకరములగు భాగములను చరిత్రలనుండితీసివేయించవలెననది. ఈతీర్మానము తక్కిన అన్నితీర్మానములతో బాటు అన్నిదేశముల ప్రభుత్వములకు చూపబడినది: అన్ని ప్రభుత్వములును అతీర్మానమునామోదించినవి. భూలోకయుద్ధములవిసర్జనమొనర్చుటకుముందు మానసికయుద్ధములవిసర్జన జరుగవలెను. అందుకు ప్రపంచమునుదృష్టియందుంచుకొని, ప్రపంచ కళ్యాణమును తలంచు పండితులచే వ్రాయబడిన చరిత్రగ్రంథములు ముఖ్యావసరములు.

ఇదేవిధముగ హిందూదేశ చరిత్రగ్రంథములలోగూడ హిందూముసల్మానుల వైరములను రేపు భాగములున్నవనియు, అవియెట్టివో తీసివేయదగినవనియు చెప్పుచు యిట్లనుడిరి:


“నేటి యిండియాదేశము యేర్పడుటకు కారణభూతులైన హిందువులకును, ముసల్మానులకును, బ్రిటిషువారికిని మధ్యసామరస్యమునకు భంగకరములగు భాగము లనేకములు చరిత్ర గ్రంథములందుగలవు. - హిందూముసల్మానుల మధ్య సామరస్యమునకును, భారతీయులకును బ్రిటిషువారికిని మధ్యసామరస్యమునకును భంగకరములగు భాగములను బళ్ళలో చదివించు గ్రంథములనుండి తీసివేయుట చాల ముఖ్యావసరము. మనతర్వాత వృద్ధికిరాబోవువారిలో పరస్పర ప్రేమను నాటుట మనవిధి. యుద్ధములను, జయములనుగూర్చి యెక్కువగా వర్ణించుటవలన నిది సిద్ధింపదు. వైజ్ఞానిక, సాంఘిక, ఆర్థిక కళ మదిగాగల పెట్టుండెనను విషయములకు యెక్కువప్రాముఖ్యతనిచ్చి యుద్ధములకు, జయములకు తక్కువ ప్రాముఖ్యత నిచ్చునట్లైన నిది సిద్ధించును.

“హొయిన కెంయొంవెల్లలోవాలన్ హేస్టింగ్సు వంటి ఒకపురుషునిపై ఒకదానికొకటి పొకటి భిన్నములగు అనేకఅభిప్రాయములు హిందూదేశ చరిత్రగ్రంథములలో వ్రాయబడినవి. దీనికి కారణము జాతీయోద్రేకమునునుస్పష్టమైయుండుటయేమాత్రమే కాదు. జాతీయోద్రేకము వృద్ధియగుటచేనే జాతీయ నాయకులయెడను సాంఘిక నాయకులయెడను గ్రంథకర్తయొక్క అభిప్రాయము పూర్తిగా మారవచ్చును. అందుచే దేశీయచరిత్రకారులయొక్కయు, విదేశ చరిత్రకారులయొక్కయు అభిప్రాయములలో స్పష్టభేదములు గలవు ఉండవచ్చును. కాని యింగ్లీషు చరిత్రకారులలోనుండియే హిందూదేశచరిత్రయందలి ఒకే విషయముపై ఒకదాని కొకటి భిన్నములగు అభిప్రాయములు అనేకములు వెలువడినవి. ... ... ప్రపంచమునందలి ఒకరేవిషయములను గూర్చిన చరిత్రగ్రంథము ... ... ప్రత్యేక సామర్థ్యముగలవారిచే వ్రాయింపబడవలెను. ప్రపంచదృష్టిగల విజ్ఞులు నీటిని ... ... కపాలి చూడవలెను. ఈపని పరిశీలించునప్పుడు హిందూ, ముసల్మాను, బ్రిటిషు ... ... ప్రతినిధులుగనుండవలెను. ... ... ఉన్నారు. జాతిసమితి విజ్ఞాన సహకారోపసంఘమునకు శాఖగా ... హిందూదేశమునందును ఒక ... ... ముందువారు మొదలగువారి ... ... కొన్నిపద్ధతుల యిన్నివిధముల ... ... సరియైన యిప్పుడును కొరతనుఅంగీకరించి శాస్త్రీయ విషయములను ఉపయోగించి మంచి మూల గ్రంథమును వ్రాయుటకు యత్నించవలెను.”

తర్వాత హనుమంతరావుగారు పరీక్షలు ఒకపుటు మంచిపద్ధతిగాదనియు, అయినను అది తప్పించుకొనసాధ్యముకానిదనియు, వర్తమానపత్రికలలో జవాబులపత్రములను ఇష్టులలో యేదో యొకపద్ధతి, ఒకమెట్టుపై సృష్టికరబడుటుచేవలెననియు, నెక్కలలో నూటికి ౧౦ మార్కులు ౧౦౦ మార్కులుగూడ సంపాదించుకొనుటకు సాధ్యమైయుండ చరిత్రలో అద్భుతమైన జవాబులకు ఉండమార్కులకంటె హైన యిచ్చుటను నిరాకరించురనియు, పరీక్షఫలితము ప్రకటించుటకుముందు న్యాయమైన మాడరేషను పద్ధతిననుసరించినచో నీలోపము తీరగలదనియు చెప్పిరి.

తుదకు ఉపాధ్యాయులు తమదృష్టిని సంపాదన మార్గముగమాత్రమే గాక పవిత్రమైన విధిగా ఎంచి అనుసరింపవలెననియు, యిట్టి సంస్కరణము లెట్టివైనను యెట్టి ఫలితమునుగాని యీయజాలవని చెప్పి ముగించిరి.

సికింద్రాబాదు ఉపాధ్యాయసంఘ వార్షికోత్సవములో యీముఖ్యఉపన్యాసములు తప్ప మరేమియు ముఖ్యమైనవి జరుగలేదు. ఆదివారము ... ... ఉపన్యసించిరి. ... ... గంటలవేళ ... సాంవత్సరిక కార్యనిర్వాహకులెన్నుకొనబడిరి. మధ్యాహ్న సమావేశమందు మైస్సుబోధనగూర్చి ఉపన్యాసము నొకరుచదివిరి. సాయంకాలమందు ప్రదర్శనములు మొదలైనవిజరిగెను. ఉన్నత సూక్ష్మముగా చిత్రలేఖనము, కొయ్యపని, మట్టిపని మొదలగువాటికి సంబంధించినప్రయత్నములు జరుపబడినవి. వాటిలో ప్రశస్తమైన నిర్మాణములకు బహుమతులీయబడినవి. తుదకు కృతజ్ఞతా వందనములతో సభ్యులు లేచి పోయిరి.



క్రొత్త తెలుగు టాకీలు

ద్రౌపదీవస్త్రాపహరణము

సరస్వతీ టాకీసువారు సంకల్పించిన ద్రౌపదీ వస్త్రాపహరణము కొల్హాపూరుసినీటోన్ లో చాలా చురుకుగాతయారుచేస్తున్నారు. ఈనెల ౧వ తేదివాడే షూటింగు ప్రారంభము యినది. అప్పుడే ౫౦౦౦ అడుగుల చిత్రము షూట్ చేశారు. రెండురంగాలు సంపూర్ణంగా ముగింపబడ్డాయి. అందులో ఒకభాగం శిశుపాల సభామండపరంగం సంస్కరింపబడి పరిశీలనార్థం "హంసాటాకీసు"లో ప్రదర్శింపబడింది. ప్రేక్షకులంతా ప్రశంసించారు. అందలి అజంతా కళాకౌశలం, అద్భుతములయిన సెట్టింగులు, వివిధదృశ్యాలు చూచినవారికి నిర్వాహకులైన హెచ్. యం. రెడ్డి, సి. వి. శేషయ్య, జి. రామబ్రహ్మంగార్ల కౌశలం, పరిశ్రమ వ్యక్తపరుస్తున్నాయి. నవంబరు ౧౫వ తేదినాటికి ఈఫిలిము విడుదలకావచ్చును. మొత్తంమీద యీటాకీ ఆంధ్రసినిమా పరిశ్రమలో ఒక నూతనాభివృద్ధిని తప్పకుండా చూపిస్తుందని నమ్మవచ్చును.

ద్రౌపదీమానసంరక్షణము చంద్రగుప్త

టి. రాఘవాచార్యులుగారి పాత్రధారణం

లక్ష్మీఫిలిమ్సువారు ద్రౌపదీ మానసంరక్షణము, చంద్రగుప్త టాకీలు తీయడమునకుపూనుకున్నారు. సన్నాహాలు అతిచురుకుగా జరుగుతున్నాయి. ఇందు రెండువిశేషాలు గమనింపదగినవి: జగమెరిగిన నాట్యకళా ప్రపూర్ణుడు టి. రాఘవాచార్యులుగారు ఈ రెండుచిత్రాలలో ప్రధానపాత్రలను ధరించడమే గాకుండ యీకంపెనీవిషయములో అత్యంత శ్రద్ధవహిస్తున్నారు. ఇదెంతయు ఆశాజనకము. నాటకరంగంలోను, సినిమారంగంలోని ఆంధ్రదేశమంతట జయఘోషలు సంపాదించిన నటీనటులు ఆంధ్రగాంధర్వ జొన్నవిత్తుల శేషగిరిరావు, సంగీతవిద్వాన్ అద్దంకి శ్రీరామమూర్తి, దొమ్మేటి సూర్యనారాయణ, మాధవపెద్ది వెంకటరామయ్య, వైతాగోపాలం, వి. వి. సుబ్బయ్య, పారుపల్లి సుబ్బారావు, బందా కనకలింగేశ్వరరావు, మాస్టర్ మల్లేశ్వరరావు, డాక్టరు శివరామకృష్ణారావు, పద్మావతీదేవి, శ్రీరంజనిగార్లు పాల్గొని వీరికి తోడ్పడుతున్నారు. ఒక్కొక్కఫిలిముకును లక్ష, లక్షరూపాయలు వ్యయపరచి సర్వాంగసుందరంగా చేయ సంకల్పించారు. అంతేగాక ఈకంపెనీవారు ఆంధ్రదేశంలో తగినస్థలంలో ఒకఅపర్వప్రాయమైన స్టూడియోను నిర్మింపదలంచారని వినడానికి చాల సంతోషంగావుంది.

వీరి టాకీలలో మొదటిదైన ద్రౌపదీమాన సంరక్షణము డిసెంబరు ఆఖరులోగా ప్రదర్శింపబడవచ్చునని ఊహిస్తున్నారు. వీరిసంకల్పం ఆంధ్రసినిమా పరిశ్రమకొక అలంకారప్రాయంగా వుంటుందని నమ్మకం.

సికిందరాబాదులో తెలుగుటాకీలు

రాజేశ్వర టాకీసులో శ్రీయుతతుంగలచలపతిరావు దాసరికోటి రత్నంగార్ల వాల్గొన్న సతీసక్కుబాయి విజయవంతముగా ప్రదర్శింపబడుచున్నది.

మనోహరటాకీసులో భక్తకుచేల ప్రదర్శింపబడుతున్నది. సికిందరాబాదులో ఎన్నిమో తెలుగుటాకీలు ప్రదర్శింపబడుతాయి. అక్కడి ఆంధ్రులు వాటికిప్రోత్సాహమిస్తున్నారు. హైదరాబాదునగరంలో యింతమంది ఆంధ్రులున్నప్పటికీ తెలుగుటాకీలు విశేషంగా ప్రదర్శింపబడకపోవడానికి తెలుగువారి నిరాదరణయే కారణమేమో తోస్తున్నది. ఆంధ్రులటాకీ పరిశ్రమను ప్రోత్సహించడంలో హైదరాబాదు నగరంలోని ఆంధ్రులు ఉత్సాహం చూపించాలి.

ప్రభువుగారి జన్మదినోత్సవము

నేటిఉదయము ౭ గంటలకుముందుగా అన్నితరగతుల సైనికులును, ఫతేమైదానములో చేరుకొనిరి. శ్రీప్రభువుగారు ౯ గం॥ వేళ మైదానమునకు చేరగనే తోపులుపడెను. తరువాత సైనిక విన్యాసములు జరిగెను. ఈవైభవమునుచూచుటకు జనులనేకులు పోయియుండిరి. దాదాపు 11 గంటలకు అందరును మరలిపోయిరి.

ప్రమాదము

ఈఉదయము ౯ గంటల ప్రాంతములో ఫతేమైదానము సమీపమున ఒకచెట్టుకొమ్మ విరిగి పడినప్పుడు దానిపైనుండిన ఒకదుక్రిందబడెను. అతడు స్పృహతప్పి పడిపోయెను.

మ.ఘ.వ. నిజాంస్టేటు రైల్వే

ప్రకటన

దీపావళి సెలవులు—1935 తగ్గింపుధరల తిరిగివచ్చు టిక్కెట్లు

బుధవారము 16 వ అక్టోబరు 1935 మొదలుకొని సోమవారము 25 అక్టోబరు వరకు రెండురోజులు కలుపుకొని 1వ తరగతి, 2వ తరగతి, 3వ తరగతి తిరిగివచ్చు(రిటర్న్)టిక్కెట్లు ఈరైల్వేయొక్క లోకలులోను నేరుగాపోవు టిక్కెట్లును ఈక్రింది చార్జీలు నిబంధనల ప్రకారము యివ్వబడును.

మొదటితరగతి		ఒకటిపైన ఒకటిలో
రెండవతరగతి	...	మూడవవంతు సింగల్ ఫేర్సు
మూడవతరగతి		ఒకటిన్నరసింగల్
అన్నిబండ్లకు	...	ఫేర్సు

ఈక్రింద వివరించిన కనీసపు చార్జీలకు చెల్లును.

మొదటితరగతి	...	రు 16-13-0
రెండవ ,,	...	8- 7-0
మూడవ ,,	...	2-12-0

ఈ రిటర్ను టిక్కెట్లు 7 వ నవంబరు 1935 గురువారమునాటి అర్థరాత్రిదనక ప్రయాణము ముగియునట్లు దొరకును.

ఇంకను వివరములకును, ఇతర రైల్వేలవారుయిచ్చు తగ్గింపుచార్జీల వివరములకును స్టేషనుమాస్టరులకుగాని లేక ఈక్రింద సంతకము చేసినవారికిగాని వ్రాయుడు.

(ఆజ్ఞలో)

సికిందరాబాదు తే 4-9-1935 — చీఫ్ ట్రాన్సు పోర్టేషను సూపరింటెండెంటు మరియు చీఫ్ కమర్షియల్ మేనేజరు

ప్లేగురోగచికిత్స

కాచీగూడ కూతీవాల్యాటువద్దనున్న యోగామృత వైద్యశాలలో డాక్టరు జేరామ్‌దాస్, వైద్యరాజ (ఇర్నాల)గారు ప్లేగురోగులకు ఉచితముగా చికిత్సచేయుచున్నారు. అవసరము కలిగినవారందరు లాభముపొందవలెనని ప్రకటించుచున్నది.

అతివిచిత్రము ! ఆందోళనము !! అత్యద్భుతము !!!

వెస్టెండుటాకీసులో

శనివారము 28వ సెప్టెంబరునుండి మంగళవారము 1వ అక్టోబరువరకు

ఇదివరకువచ్చిన యిటువంటి చిత్రములన్నింటిని మించిపోయినది.

ప్రాచీన నాగరికత కలిగి, మూఢ నమ్మకములలో మునిగియుండి

దివ్యమైన పనోరమ

అక్కడి దేశీయస్త్రీలు పెద్ద అడవిపోతుల పాదముల వద్ద నృత్యము చేయుట, ఘోరమైన అడవి మృగములు దేవతలుగా పూజింపబడుట మొదలగు అద్భుత దృశ్యములతో.

అంగోర్ 'ANGKOR'

లో చూడుడు ఇరువురు సాహసికులు మూరవియనులు దొరకక్కయు రాని కాంబోడియా, ఇండో చైనా, మోరారణ్యములలో గొప్ప నగరముగు అంగోర్‌రాలో మాయమైన ౧౦ లక్షల ప్రజలను వెదకుటకు వెళ్లి యున్నారు.

బుధవారము 2 నుండి శుక్రవారము 4 అక్టోబరు వరకు

డెవిల్స్—Devils

ప్రపంచ విఖ్యాత వినోదకులు లారెల్ మరియు హార్డీ నటించియున్నారు.

శనివారము 5వ అక్టోబరు నుండి

డెవిడ్ కాపర్‌ఫీల్డు David Copperfield

రాయల్ టాకీస్‌లో

శనివారము 28 వ సెప్టెంబరు నుండి జరుగుచున్నది.

న్యూ థియేటర్సు న్యూ యిండియా కంపెనీవారి

కార్వాన్ హయాత్

రతన్‌బాయి, రాజకుమారి, సహగల్, నవాబ్ సాన్యాల్

మొదలగు విఖ్యాత నటీనటులు నిర్వహించిరి.

వచ్చుచున్నవి!	త్వరలోవచ్చుచున్నవి!!
హంటర్‌వాలి	ఖతలె ఆమ్
బాలహత్య	దేవదాసు

కృష్ణాటాకీసులో

శనివారము 28 వ సెప్టెంబరునుండి జరుగుచున్నది

భూల్ కా భోగ్

హరిజనవారము

హరిజనవారోత్సవము (వసతిగృహము) కాచిగూడెములో ౨౮ సెప్టెంబరు ౧౯౩౫ మంగళవారము నాడు సాయంత్రము జరిగినట్టి సభ సమావేశమైనది. శ్రీయుత గణపతిరావుగారు అధ్యక్షులు అధ్యక్షపీఠము నలంకరించిరి. హరిజన బాలుర ప్రార్థనతో కార్యక్రమమారంభమైనది. "హిందూ సంఘములో అస్పృశ్యతయనునది యుండరాదనియు, అందరికిని పబ్లికు విద్యాలయములను, బావులను, ఇతర స్థలము లుపయోగించుకొను అధికారము కలదనియు ఈసభవారు తీర్మానించుచున్నారు." అను తీర్మానమును దేశభక్త వామనరాయకుగారు ప్రతిపాదించి, అస్పృశ్యతా నిర్మూలనావశ్యకతను బోధించిరి. ఈ తీర్మానమును మా. హనుమంతరావుగారు బలపరచిరి. ఇది అంగీకరింపబడినట్లు ప్రకటింపబడెను. తరువాత విద్యార్థియగు శ్రీయుత వేంకట లక్ష్మణరావుగారును, సేటు హరికిషన్ ధూత్ గారును, అరగొండ స్వామిగారును, బాల్‌సెట్టి లింగన్న గుప్తగారును హరిజనసేవక సంఘ సభ్యులగు శ్రీయుత రావిచారాయణరెడ్డిగారును ఉపన్యసించిరి. పిమ్మట అధ్యక్షమహాశయులు గంభీరముగ నుపన్యసించుచు, అస్పృశ్యతా దోషము వేలసంవత్సరములనుండి వచ్చుచున్నదనియు, ఇది ఒకసారే తొలగుట కష్టమనియు, అయినను ఉత్సాహము గోల్పోక అందరును శక్తికొలది పాటుపడవలయునని ఉద్బోధించిరి. కార్యదర్శి శ్రీయుత హరిశ్చంద్ర హెడా బి.ఏ. గారు అధ్యక్షునకును, ఉపన్యాసకులకును వందనము లర్పించిరి.

హరిజనోద్యమమునకై చందాలు ప్రోగుచేయు కార్యమువక్రమింపబడినది. చందాలిచ్చిన మహాదాతల పేర్లు ప్రకటింపబడినవి. ప్రార్థనాగీతముతో రాత్రి గం. ౭॥వేళ సభ ముగింపునకు వచ్చెను.

సభకు సికింద్రాబాదు హరిజననాయకులగు శ్రీయుత బి. యస్. వేంకటరావు కంట్రాక్టరు గారును, ఇతర హరిజనసోదరులును వచ్చియుండుట విశేషము.

కీ. శే. మామునూరు విశ్వనాథరావుగారు

శ్రీ జనార్దన గ్రంథాలయ కార్యదర్శులును, చిత్తరంజన నాట్యమండలి అధ్యక్షులును, ఆంధ్ర సారస్వత సేవాసమితియొక్క గౌరవ కార్యదర్శులును, భాషాభిమానులును, నాట్యకళోపాసకులును, గాంధీమహాత్ముని సత్యాగ్రహ సమరమున పాల్గొనిన దేశభక్తి పరాయణులును, తృతీయ ఆంధ్రమహాసభలయందు తోడి సోదరులతోపాటు శ్రమకోర్చి కార్యక్రమముల నిర్వహించినవారును, అన్ని విషయముల యందును నాకు బాసటగానిలిచి సత్కార్యాచరణములందు ముందడుగువైచు నాసోదరుడు తన 29 సంవత్సరముల చిరుప్రాయమగు ప్రతిభయమును, భార్యాపుత్రులను నిల్చి, సోదర సోదరీమణులను వీడి ౧౬ అజూర్ (భాద్రపద శు॥ ఏకాదశి) ఆదివారం సాయంత్రం గం ౬—౧౫ నిమిషములకు శాశ్వత బ్రహ్మలోక ప్రాప్తినొందెనని తెలుపుట కెంతయు చింతిలుచున్నాను. ఈశ్వరేశ్వరుడు సోదరుని పవిత్రాత్మకు సంపూర్ణ శాంతిని ప్రసాదించుగాక! వీరిచే రచింపబడిన వ్యాసోపన్యాసములు త్వరలో కూర్చి గ్రంథ రూపమున ప్రకటింపబడునని నమ్ముచున్నాను.

నాగభూషణరావు,
మామునూరు.

ఆబ్కారీ నాజిము

౧౩౪౫ ఫ నుండి ఈయుద్యోగము పైన మౌల్వీ గులాంమహమూదుసా॥ ఖురేషీగారు నియోగింపబడినారనియు, ఇదివరకీయుద్యోగము వహించుచున్న మిస్టరు భగవాన్‌దాసుగారు వరంగల్లులో అధిక మొత్తముగా నియోగింపబడుదురనియు వదంతిగానున్నది.

బురకాలోని దొంగదాని యుక్తి

నగరములోని ఒక అందగత్తె బురకావేసుకొని దుకాణమునకు పోయి, తనకు నెత్తునదనియు, ఆమె సౌందర్యమువలన నాకర్షింపబడి అచ్చటివారందరు సందర్భమున వారికంటబడు మ్ముగొట్టి వస్తువులు దొంగిలించి పోవుచున్నదనియు, ఈపద్ధతి అక్కడకరానిచో, "పాము పాము" అని అరచియో "తేలు, తేలు" అని అరచియో, దుకాణమువారిని గందరగోళములో పడవేసి, పాము లేక తేలుకొరకు వారు వెదకులాడుచుండగా తాను ధనమును చెకకిని పరారి చిత్తగించుచున్నదనియు ఇదివరకు పత్రికలో ప్రకటింపబడినది.

గతశుక్రవారము రాత్రి ఈమె బొగ్గులమ్ము దుకాణమునకు బొగ్గులకొను మిషమీద వెళ్ళి "తేలు, తేలు" అని అరచెను. దుకాణమువాడు పాపము తొట్రుపాటుతో తేలును వెదక నారంభించగా ఈమె రూపాయిలసంచి తీసుకొని వెళ్ళిపోయెను. పోలీసువారికి ఈసమాచారము తెలిపినమీదట, పోలీసుజవానులు జమాదారు కలసి, ఫతేదర్వాజాయందు మసీదుగంజులోనున్న ఈమెయింటికిపోయి ఈమెను పట్టుకొనయత్నించిరి. ఇంతలో ఆమెమగడు బయట ఎచ్చటనుండియో తప్పద్రాగి ఖడ్గము నదుమున త్రేలాడించుకొనుచు అచ్చటికి వచ్చెనట! పోలీసువారితో మాట్లాడి, తనభార్యను పట్టుకొన వారువచ్చినారని గ్రహించి అతనిపైన ఖడ్గముతో దాడిచేసెను. పర్యవసానమేమనగా, జమాదారుకు గాయములు తగిలినవి! అంతే కాని ఆమె పట్టుబడలేదు. పాపము జమాదారు వైద్యశాలలోనికి పంపబడి చికిత్సపొందుచున్నాడు! కథవలె విచిత్రముగానున్నది! విచిత్రముకాని యథార్థమునుండీ! (ఇది రహబరెదక్కన్ పత్రికలోనివార్త.)

ఆడిటర్ జనరల్

నవాబ్ ఫఖురుయార్‌జంగు బహాదరు (ఫైనాన్సు మెంబరు) తనఉద్యోగపు పనులకు ఆడిటరు జనరలు పనికూడ నిర్వహింతురని వదంతిగానున్నది. సదరుమహాసభుగారు తమ ఉద్యోగముపైన ఎప్పటివలెనే ఉందురు.

సుల్తానుబజారులో ప్లేగు

పెద్దబావిదిగ్గనున్న కృపారాంబాగులో ఒక బాలిక ప్లేగువలన మృతినొందినది. వారి ముగ్గురికీ వ్యాధి తగిలినందున వారు ప్రత్యేకముగ వైద్యశాల కంపబడినారు చుట్టుపట్టులవారందరు టీకాలు తీయించుకొనుచున్నారు.

రజతోత్సవము—అఖిలభారత "ముషాయిరా"

మ. ఘ. వ. ప్రభువుగారి రజతోత్సవ సందర్భమున అఖిలభారత "ముషాయిరా" జరుగవలయునని ఆలోచన జరుగుచున్నది.

("ముషాయిరా" అనగా కవులపరిషత్తు దీనిలో కవిశేఖరులంతను కవితాప్రతిభను ప్రదర్శించెదరు ఈసందర్భములో ఆంధ్రకవిత్వము ఉద్ఘోషింపజేయ బడియుండునని నా నమ్మకము
గో. ప. సం.)

క్వెటా భూకంప ఫిల్ము

లాహోరునగరమున నిర్మింపబడిన ఫిల్మును హైదరాబాదులో ప్రదర్శింపరాదని ప్రభుత్వమువారిచే నిషేధింపబడినదని తెలియుచున్నది.

పటన్చెరువులో గ్రామోద్ధరణోద్యమము

వ్యవసాయ శాఖాధ్యక్షులిచ్చిన సలహా

హైదరాబాదు (దక్కన్) 5-12-1935

మ. ఘ. వ. నిజాంప్రభుత్వపు వ్యవసాయశాఖయొక్క అధ్యక్షుడు 29 ఆగస్టు 1935నాడు పటన్చెరువులో జరుగుచున్న గ్రామోద్ధరణకార్యములను పరిశీలించిరి. పటన్చెరువు గ్రామోద్ధరణ సంఘపక్షమున చేయబడుచున్న పనుల చూచుటకై వారు ఆగ్రామోద్ధరణ కేంద్రముయొక్క మొహతెమింగారిని, ఆసంఘ కార్యదర్శియగు వైద్యాధికారిని. డాక్టర్ కుమార్ గారిని వెంటనిడుకొని గ్రామమంతయు తిరిగిచూచిరి. ఆసంఘముయొక్క క్రొత్త కార్యదర్శియు, ఆకేంద్రముయొక్క మొహతెమింగారును కలిసి చేసిన ప్రయత్నములచే నదరు సంఘముయొక్క పక్షమున చేయబడుపనులు విస్తరించినవి. ఇదివరకు వాడుకగాజరుగు ఉద్ధరణ విధులే గాక క్రొత్తపనులు రెండు చాలముఖ్యములైనవి పూనుకొనబడినవి. పాడుపడి మురికిగానున్న బావుల నేకములు బాగుచేయబడినవి. అవి యిప్పుడు పరిశుభ్రముగాను ఆరోగ్యమకాలముగాను కనబడుచున్నవి. ఇక్కడయింకను తక్కిన బావులుకూడ బాగుచేయబడుచున్నవి. రుదను గ్రామమందలి బావుల నన్నింటిని యిట్లే మంచిస్థితికి తెచ్చుటకు తలపెట్టబడినది. ఇప్పుడు పూనుకొన్న మరియొకటి యేమనగా, యెరువు గోతులనుత్రవ్వుట. పరిశుభ్రపద్ధతినయొన్నియో గోతులు త్రవ్వింపబడినవి. ఇదివరకు అక్కడను ఇక్కడను చెల్లాచెదరుగ పారవేయబడుచుండినట్టి చెత్తయంతయు యిప్పుడు యీగోతులనిండుగ కూరబడుచున్నది. ఈపనియంతయు పటన్చెరువు గ్రామజనులచేతనే యింటింటినుండి అడిగి ప్రోగుచేసిన చందాలతో జరిపింపబడుచున్నది. ఇటీవలనే ప్రారంభింపబడిన మరియొక యుద్యమ లక్షణమేమనగా, సెకండరీబళ్ళబాలురు తమతమయిండ్లలో పడిన్నె చెట్లను, కూరగాయల చెట్లను, పూలచెట్లను వేసి పెంచుచున్నారు. ఆగ్రామోద్ధరణకేంద్రమునకు సంబంధించిన అధికారులు బడిపంతుళ్ళతో కలిసి ఆబాలురకు వ్యవసాయశాస్త్రమునందు సులభముగా బాలుర మనస్సులకు బోధపడు సంగతులను, గ్రామముయొక్క స్థితిని బాగుపరచుటకు చేయవలసిన యితరకృత్యములను నేర్పుచున్నారు. ఈబడియందు చదువుకొను బాలురు (సుమారు 15 మంది) ఈబడిస్థలములోనే రమయింపైన సమీపమున చిన్నతోటలను ప్రారంభించినారు. వారుకొన్ని సంద్రములైనపండ్ల జాతి పరిమాణములను, కొత్తరకములైనను పూల మొక్కలను, కూరగాయల మొలకలను వేసి పెంచుచున్నారు. తామువేసిన చిన్నతోటలనుచూచుకొని ఆబాలురు మురిసిపోవుచున్నారు.


గ్రామమున కంతటికిని సంబంధించిన యేపనికేని పూనుకొనినపుడు-అనగా పాడుపడిన బావుల బాగుచేయించుట, మురుగుకాల్వల తీయుట మొదలైనవన్నమాట—మొదట యేదో ఒకపని ప్రారంభించి, అది పూర్తిచేసినతర్వాతనే యింకొకపనికి పూనుకొనుటయుక్తమని వ్యవసాయ శాఖాధ్యక్షుడు ఆ గ్రామోద్ధరణసంఘ కార్యదర్శికి సలహా నిచ్చిపోయెను.

—ప్రభుత్వ ప్రకటనశాఖ.

పండిత రామచంద్రశర్మగారి ప్రాయోపవేశము

హైదరాబాదు జీవరక్షాప్రచారక మండలివారి కలకత్తా ప్రయాణము

24-9-35న పైమండలి గౌరవకార్యదర్శులగు సేట్ లాల్‌జీ మేఘజీగారు భజనమండలిని పుస్తకములను తమవెంట నిడుకొని కలకత్తా పయనమైనారు. అచ్చట కాళీఘాటులో దేవి నిమిత్తము పశుబలి ఘోరముగా జరుగుచుండునట. అచ్చట కొలదిదినములు పశుబలి నివారణార్థమైన ప్రచారముచేసెదరు. పత్రికలలో ముందు దీనినిగురించి ప్రకటించెదరు.



అందమైన రబ్బరుముద్రలు అచ్చుపనులు

సకాలమున సరసమైన ధరలకు చేయబడును. నమూనాల పుస్తకము కోరినచో పంపుదుము. జిల్లాలవారు ఆర్డరులతో ౧ రూ అడ్వాన్సు పంపవలెను.

ప్రేమసాగర ముద్రాక్షరశాల,
గౌలిగూడ, హైదరాబాదు (దక్కన్).

గ్రామములో సారా దుకాణము మూయబడుట

నేపపు జాతులను సత్వాపులజేయు చోటు

మహబూబునగరు జిల్లాలో వ్యవసాయ శాఖవారి పనులు

హైదరాబాదు: 12-9-1935. వ్యవసాయ [illegible] మహబూబు నగరు జిల్లాలో [illegible] మహబూబు నగరు, కల్వకుర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట తాలూకాలలో అనేక గ్రామములను చూచెను.

నాగరకర్నూలులో ఒక వ్యవసాయకునికి అతని పొలమును బాగు చేసికొనుటకై వ్యవసాయశాఖవారు ద్రవ్య సహాయము చేయుచున్నారు. వ్యవసాయ శాఖ అధ్యక్షుడు ఆపొలమును పరిశీలించెను. [illegible] వ్యవసాయశాఖ [illegible] ఇప్పుడు అక్కడి [illegible] నెం: 213 [illegible] వేయబడియున్నవి. [illegible] వ్యవసాయ శాఖ అధికారులచేత [illegible] ఆపొలముకు తగినంత యెరువు లభించుచున్నది. ఆ పొలముయొక్క యజమానుడు వ్యవసాయశాఖనుండి [illegible] ఉపయోగించుచున్నాడు. [illegible] చాల [illegible] చేయబడినవి.

వ్యవసాయ శాఖ అధ్యక్షుడు అటుతర్వాత [illegible] పోయిరి. ఇది "నేపము [illegible]" [illegible]

[illegible]

మూడు [illegible] గుంపులు గుంపులుగా [illegible] వ్యవసాయశాఖవారు గ్రామములలో [illegible] గుంపులుగ [illegible] నష్టము కలుగకుండ [illegible] వ్యవసాయ శాఖవారి [illegible] ప్రారంభించినట్లుగూడ తెలిసినది.

హైదరాబాదు సహకార సంఘము యొక్క ప్రచారకుడు పట్వారీవు గ్రామోద్ధరణ [illegible] మహబూబునగరు [illegible] సహకార, వ్యవసాయ, పశువైద్య శాఖల అధికారుల సహాయముతో గ్రామోద్ధరణమును [illegible] ఈ గ్రామములో [illegible] నెం. 213 [illegible] గ్రామములో అక్కడక్కడ [illegible]

[illegible]

—ప్రభుత్వ ప్రకటన శాఖ

మసీదుల ముందు బాజాలు వాయించుట ఇస్లాంమత నిషిద్ధము కాదు

ముసల్మానులకు ఫజ్లి మెయరు యొక్క హితవు

ఈమధ్య క్రొత్తగా ఎన్నికలు జరిగిన తర్వాత ఫజ్లి మునిసిపలుబరో యొక్క మొదటి సాధారణ సమావేశము 16 సెప్టెంబరునాడు జరిగెను. అప్పుడు సర్దార్ మహబూబ్ అలీ ఖానుగారు రాబోవు మూడు సంవత్సరములకు [illegible] సంఘమున అధ్యక్షుడుగా నెన్నుకొనబడెను. 2000 మందికి మించి హిందూ ముసల్మానులు సభామండపమున చేరిరి.

ఎన్నికలైన తర్వాత సర్దార్ సాహెబుగారు సంవత్సరమున అచ్యుటిజనమును [illegible] సంబోధించియుండిరి.


[illegible] గారి అభినందనములకు తగిన జవాబిచ్చుచు సర్దార్ సాహెబుగారీవిధముగ చెప్పిరి:-

"హిందువులు, ముసల్మానులు రెండు తెగలును [illegible] ఇరు తెగలును హిందూ దేశమునకు విదేశీయులే. ఇచట నెలకొనుటకు పూర్వమా రెండు తెగలును మధ్యఆసియాలో నివాసముండిరి. మానవజాతి ఈగోళముమీద ఉద్భవించినది మొదలు ఆదేశమందే ప్రవర్తిలుండిరి. ప్రతివారును తమదేశకాలపు పరిస్థితుల ననుసరించి తమబోధనలను సృజించుకొనుచుండిరి. కాని ప్రపంచమువరకు చెప్పుటను మత విశ్వాసములు పురుషులయొక్క గాని, స్త్రీలయొక్క గాని శారీరికములగు గుర్తుల మార్పులేదు. గడ్డములు పెంచుకొనుటచే ముసల్మానులుగాని లేక విగ్రహపూజ చేయుటచే హిందువులుగాని అధికులుకారు. [illegible] మహాత్ములు విగ్రహారాధకులు. [illegible] వరకు, మొహర్రం, [illegible] రోజులలో సంగీతమును నిషేధించుటకు మహమ్మదీయమత గ్రంథాలలో నేమియు ఆధారము కానరాదు. [illegible] తెలిసినది. [illegible] ముసల్మానులు మసీదులముందు బాజాలువాయించుటను నిషేధించవలెనని [illegible]

స్త్రీలకు ప్రారంభ విద్య చాలును

మిడ్లపూరు విద్యా పరీక్షాధికారిణి సూచన

మిడ్లపూరు విద్యాపరీక్షాధికారిణి అక్కడి [illegible] యేండ్లనుండియున్న హిందూ బాలికా పాఠశాలను, క్రొత్తగా స్థాపితమైన క్రైస్తవమత బాలికా పాఠశాలలో కలిపివేయవలెననియు, స్త్రీలకు ప్రారంభవిద్య చాలుననియు, యిప్పటి యింగ్లీషు ఉన్నతవిద్యవలన వారికి తలిదండ్రులయెడ [illegible] గలుగుచున్నదనియు పైఅధికారులకు సూచించినదట. ఈసూచనలనుగూర్చి మిడ్లపూరులో [illegible] చంద్రడేగారి అధ్యక్షతన గొప్పసభ చేయబడెను. సభవారు సూచనము లైన మార్పులను అమలుపరచవలదని విద్యాశాఖా మంత్రిని ప్రార్థించుటకై కొందరిని రాయబారులుగ పంపుటకు యేకగ్రీవముగ తీర్మానించిరి.



హిందూదేశమునందు దళితులు హిందువులు, ముసల్మానులు రెండునుగను, [illegible] నేను నిశ్చయముగ [illegible] పూజించుచున్నాను. [illegible] హిందువులతో కలసి పనిచేసితిని."

హరిజనుని విలాపము నకు ప్రత్యుత్తరము

[౧౦వ పేజీ తరువాయి]

గాములు ప్రకటించుటకంతె యవసరము గన్పట్టదే?

"శాస్త్ర ప్రతిపాదితములు నమ్మకములకు దూరమైనవి కావున అవి త్రోసి రాజనదగినవి." యని యందురేమో? క్రైస్తవ చర్చిలలోనికి "బూట్లు" తొడుగుకొని వెళ్లినచో మందిరము అపవిత్రముగాక, దేశీయ పాదరక్షలు (చెప్పులు) వేసుకొని వెళ్లినచో "చర్చి" అపవిత్రమగునా? ఇట్టి విషయము పలుచోట్ల క్రైస్తవ చర్చిలలో యున్నదని మీకు తెలియదా? పలువురు చెప్పులను బయటవిడిచి లోపలికి వెళ్లునట్లు చర్చి ద్వారముకడ నిరోధింపబడిరి. వారిలో నేనొకడను. మీకు చెప్పులకంటె బూట్లు పవిత్రతరమని నమ్మకయున్న అందులకై ఆశ్చర్యపడ గూడదుగాని, శాస్త్ర ప్రతిపాదితములందు మాకుగల నమ్మకముల త్రోసి రాజనజెల్లునే? కొన్ని ఐరోపీయ చర్చిలలోనికి భారతీయ క్రైస్తవులకు ప్రవేశము లేదన్న విషయము జగద్విదితముగదా? దీనికి మీరేమందురు? వర్ణ వివక్షతలేని క్రైస్తవులకు, అందును క్రైస్తవ చర్చిలలోనే క్రైస్తవులకు ప్రవేశము లేదుగదా? దీనికేమందురు?

మీరు మీ వ్యాసమున "కులాచార నేమముల నద్దగించువాడు దేవునెడల ద్రోహచింతనము చేయువాడు!" అను ధర్మసూత్రమును వ్రాసితిరే! మీ వ్రాతలే మిమ్ము దేవాలయము ప్రవేశింపకుండా అటంకపరిచినవారి చర్యలను సమర్థించుచున్నవే?........ దేవాలయము గట్టించిన మెదకు వైశ్యులధనము భగవానుని మెప్పించజాలునో లేదోగాని "హరిజన" నామమున పత్రికద్వార "క్రోధానలము హెచ్చుపెరిగి వనవహ్నియై దేవారణ్యమును గాల్చుచు ప్రతీకార ప్రతిజ్ఞా ప్రవాహమై పైకుబికి వెల్లివిరియుచు, "గోలకొండపత్రిక" యందు ప్రకటించుటకు నిర్ధరించుకొనుటకు నిద్రబోనియ్యని" మీ చర్యలు మాత్రము తప్పక భగవానుని మెప్పించగలవని నా విశ్వాసము. "శత్రువునిగూడా ప్రేమించుము," అను ధర్మసూత్రమును ప్రతిపాదించు క్రైస్తవ మతమునకు జెందిన మాకు, మీకు కల్గించుకొనినంత క్రోధమెందులకు!

ఐక్యతనుగురించి ప్రస్తావించుచు స్వరాజ్యాకాంక్షుల సంబోధించి తాము "ఐక్యతలేనిది స్వరాజ్యోద్యమమునకు గడంగుట ప్రమాద"మని ప్రబోధించితిరి. తమ దృష్టియందు "ఐక్యత" యనగా మతముల యైక్యతయో లేక వర్ణైక్యతయో దెలియుండకున్నది. స్వతంత్ర, స్వరాజ్య కాంక్షుల నరికట్టుటకు మత విభేదములకు సాధ్యమా? ప్రపంచాధిపత్యము నధిష్టించి దాడిసల్పుచున్న "ముసలోని" సర్వాధికారి, దేశము యొక్క ప్రాణియు మిగిలియుండువరకు స్వాతంత్ర్యసంరక్షణార్థమై ఎదిరించుటకు కృతనిశ్చయులైయున్న అబిసీనియనులు ఏకమతస్థులా! "నాదేశము దాస్యశృంఖలముల బద్ధమైయున్నది. నా మాతృదాస్యము తొలగించుట నాకర్తవ్యము" అను భావము మాత్రమే ప్రతి భారతీయునియందును యుండవలయును. భారతదేశమున జన్మించిన వివిధమతస్థులు భారతీయులు గారా? మాతృభూమి దాస్యశృంఖలాబద్ధయై యుండుట వివిధ మతస్థులగు భారతీయులకు తలవంపులు గాదా!...... అదియునుగాక క్రైస్తవులలోనే మాల క్రైస్తవులు, మాదిగ క్రైస్తవులు మున్నగు భేదములున్నవే. స్వాగోండ్రులు సహపంక్తి భోజన, వివాహముల నేలసల్పరు? వేయేల! సవర్ణులతో సహపంక్తి భోజనాదుల నిష్ప్రగించు మాలమాదులగు హరిజనులు అన్యోన్యసపంక్తి భోజనాదుల నేలసల్పి ఏకమగుటలేదు?

తరువాత "వర్ణాశ్రమాచారము"ను గురించి శాపములగురిపించితిరి మీరు మీ వ్యాసమున, "కులాచారనేమముల నద్దగించువాడు దేవునెడల ద్రోహచింతనము చేయువాడు" అని ధర్మశాస్త్రముల వ్రాసితిరే మరి "వర్ణముల"గురించిన మీయభిప్రాయ వ్యాపనము గాదా? ... భక్త్యావేశ పరిపక్వమగు భక్తిచే భగవానుని స్న్నిధి చేరుటకు నిరోధింపబడిన ...

సమకాలీ కాభిప్రాయములు

వర్తక వ్యాపారముల వైపు దృష్టి మార్చవలెను

మత వైషమ్యముల నాపుటకు మార్గము

"మహిరెదక్కన్" (19-12-44ఫ)లో "హిందూ దేశీయులలో ఐకమత్యము, ఏకగ్రీవత్వము యొక్క మనోహార దృశ్యము సృష్టించుటకు ప్రతిభావంతమగు ఉపాయము" అను దీర్ఘమగు శీర్షికతో వెలువడిన ప్రధాన వ్యాసమునకు తెనుగు అనువాదము:

"ఉద్యోగము కావలయుననుకాంక్ష వివిధ మతస్థులలో పరస్పర ద్వేషము కలిగించుటకు ఎంత కారణ మగుచున్నదో అంతటి కారణము మరేదియు కాన్పించుటలేదు. ఈస్థితి నేటిది మాత్రమే కాదు. మాజ్ఞాపకమున్న యొక సంగతి ఏదనగా-1907 సంవత్సరమున 27 మార్చి నాడు ఫతేమైదానమునందు ఒక పెద్ద దేశాలో, అప్పుడు హోంసెక్రటరిగా నున్న మౌ. మహమ్మదుఅజీజుమిర్జా గారి అధ్యక్షతతో జరిగిన యొక మహాసభలో, అధ్యక్షుడు తన ప్రారంభోపన్యాసమున హిందూ మహమ్మదీయుల ఐకమత్యముయొక్క అవసరమును ఉద్ఘాటించి చెప్పియుండెను. "హిందూ ముసల్మానుల పరస్పర వైషమ్యమునకు కారణము చాలవరకు ఉద్యోగకాంక్షయె యున్నది" అని యాయన వక్కాణించెను. హిందూదేశము లోని ఏయే ప్రాంతములలోని హిందూమహమ్మదీయులు ఉద్యోగములు చేయువారుగా కాక, వర్తకవ్యాపారములు మొదలగువానిలో నున్నారో, ఆప్రాంతములలోనివారు పరస్పరము ఐకమత్యముతో మెలగుచుండుట కానవచ్చుచున్నది. బొంబాయిలోని హిందు ముస్లిము వర్తకులలోగల పరస్పరమైత్రిని అధ్యక్షుడు ప్రత్యేకోదాహరణముగా చూపియుండెను. ఆయుపన్యాసము చాల ప్రతిభావంతమై యుండెను. ఆకాలమునకంటె ఇప్పటికాలమున ఉద్యోగముల గోరువారిసంఖ్య చాల హెచ్చుగానున్నది. వారిసంఖ్య ఎట్లు హెచ్చినదో మతసంబంధ వైషమ్యమును, కలహములును అట్లే హెచ్చినవి, హెచ్చుచున్నవి.

దేశీయ సంస్థానములలో, దురదృష్టమువలన హిందూ ముస్లిము ప్రశ్న యొకటియేకాక, దేశీయ పరదేశీయభాగముకూడ యొకటి ఉద్భవించుచున్నది. ఇటీవలన ద్వేషాగ్ని హిందూమహమ్మదీయులలోనేకాక, దేశీయ పరదేశీయులలోకూడ తీవ్రతరముగ వ్యాపించుచున్నది. యథార్థము పరిశీలించి చూచినచో ఈ వైషమ్యము గొప్ప ఉద్యోగవిషయములో అంత హెచ్చుగా కలుగదు. ఏలయనగా ప్రతి దేశీయ సంస్థానముయొక్క రాజ్యాంగము, దానిపరిస్థితులను పాలిసీనిబట్టి జేరుగానుండును. పెద్ద ఉద్యోగములు దానినిబట్టియే యియ్యబడుచుండును. చిన్న ఉద్యోగముల గోరువారిసంఖ్యయే సాధారణముగా హెచ్చు. వారికే ఉద్యోగ సంపాదనమునకై చాల కష్టపడవలసియుండును. కనుక స్వదేశ సంస్థానములలోనే ఆ సంస్థానవాసుల

... నను పరదేశీయులకు వారికని తీవ్రమగు పోటీ ఏర్పడుచున్నది. దీనివలన నష్టమున, మస్లిం ... తప్ప ఒయటివారికి వేరులాభము కలుగదు. దేశీయులకైనను లాభముకలుగదు. ఇట్టిమత వైషమ్యములను పాదచూపకుండ చేయవలయు ననిన చో, మాయభిప్రాయమేమనగా, ప్రజలను వీను యౌవనులగువారి శ్రద్ధను ఉద్యోగముల (వాకరీల)నుండి మరలించి వర్తకవ్యాపారములవైపు త్రిప్పుట చాలమంచిది. దీనివలన మౌ. అజీజుమిర్జాగారు వచించినప్రకారము మతవైషమ్యములు తొలగిపోయి, ఐకమత్యము ఏకగ్రీవత యొక్క మనోహరదృశ్యము సృష్టింప వీలు కలుగగలదు."

... ంచుకొన్నంత కోపమునకు వచ్చినచో, ... ము ... అయినప్పటికి జీవనులకు ద్వేగులి కృతోత్సాహముతో, అధిక త్యాగములతో, భక్తిమార్గమున తన్మయుడగును. గంగ ప్రవాహమును నరికట్ట సాధ్యమా? శిలస్థాపక స్వభావముగల రబ్బరు ఎంతమారము పోవునట్లు లాగిన అంతకంటె గిగుణీకృత వేగమున తన పూర్వదశను జెందుటకై యత్నించునుగదా?

(నాటి ప్రేక్షకుడు)

ఆంధ్రులకు
౨౦ లక్షల నిజాం రాష్ట్రాంధ్రుల అభివృద్ధికి ముఖ్యసాధనము? గోలకొండ పత్రికా పోషణము.

గోలకొండపత్రిక

GOLKONDA PATRIKA

HYDERABAD-DECCAN

The First Telugu Bi-Weekly in Andhra Desa and the only Telugu Newspaper for H.E.H. The Nizams Dominions.

వర్తకులకు
నిజాం రాష్ట్రపు ఎనిమిది జిల్లాలలోని ఆంధ్రులతో మీ వర్తకాభివృద్ధికి సాధనము? గోలకొండ పత్రికలో ప్రకటనము.

Vol. 10. | **Monday 3o—9—1935** | **No. 40.**

భీమ గోకర్ణ చోళుల వంశ వృక్షము

పస్పుల కోవూరు భరతయ్యగారు

గోలకొండపత్రిక సంపుటం (౧౦) సంచిక (౩౦) లోని పూర్వశాసనము లనుకూర్చిన కొన్ని సందేహములకు ప్రత్యుత్తరము యీ క్రిందవిధముగ నడుచున్నది:—

శ్రీయుత విద్వాన్ కపిలవాయి అప్పన్న శాస్త్రి గారికి......................

కందూరువారిని దేవచోళులనుటకు మామిళ్ళపల్లి ఏకేశ్వర శాసనముండుట్టి నిరూపింతును. కోదూరువారిని కర్ణాటకచోళు లనుటకు మఖ్తలు నారాయణపేట ప్రాంతమున మున్నగుకొల్లు మొదలగుశాసనము లాధారముగ నున్నవి.

తమరు కుందూరోళులను కర్ణాట పుణ్యగాను వారిం చినవారని యున్నారు. అటుయాధారముగలన వచ్చి మాసప్రసంగముగాని ఇతరత్రని చెక్కబడిగాని శాసనములున్నట్టుల కన్పడలేదు. నా చూచిన శాసనములలో కుందూరులందరు కోదూరు కందూరువారనియే స్పష్టముగా నున్నది.

ఉదయాదిత్యుడు ఉదయాదిత్యాలంకారము గ్రంథమును, గోకర్ణుడు గోకర్ణ ఛందస్సును రచించినాడనియు—వాగీంద్ర చూడామణి యను జైనాచార్యుని శిష్యుడనియు నేను వ్రాసినది శ్రీయుత మనవల్లి రామకృష్ణ కవి గారు చెప్పినమాటలు, ఆంధ్రుల చరిత్రనుండియే వ్రాసినాను. ఈమాటలు పోలికలు నిరూపించి నవి యగుటచే, నలువురు స్మరించుటచే అట్లు వ్రాసినాను. కాని తమరు వైయాకరణులనుండి నిజము తేల్చగల ఆధారములనెవరును సేకరించలేదు. చారిత్రకవిషయముల కొందరాయుధులచే స్పష్టీకరించుట లేదనిగాని, అట్లు స్పష్టీకరింపనులు కోరుని ఖండించుటయు మాత్రము తమరే యాధారమునుండి అనుచున్నారు.

మామిళ్ళపల్లి శాసనములు ప్రతులు వ్రాసుకున్నవాడను నేనే. అయ్యది శ్రీకృష్ణదేవరాయల ఆంధ్రభాషా నిలయమునకును శ్రీమాన్ శేషాద్రి రమణకవుల (శతావధానులు)వారికి వినుకొన ప్రకటనార్థము అంపియుంటిని. వారలు తమ తెలంగాణాశాసన గ్రంథములందును, మరియు కొన్ని వ్యాసములందును ఆంధ్రనిలయమునుం పొందు పరచికొనియున్నారు. ఎవరున్నూ అవిలమునవని పోయి ఇంటిలోని కొమామిళ్ళపల్లి శాసనములు చూచలేదు. మీకోసలయందే అనాసక్తమున్న మరికొన్ని శాసనము లు చూపింతును.

ఈమామిళ్ళపల్లి మాచు శాసనములో ఒకటది సంస్కృతములో వద్య (౧౦) శ్లోకములతో యున్నది. అందున్న పద్యములో గోకర్ణుడు వానిసమూరుడు ఉదయాదిత్యుడు అతనికి భీమ గోకర్ణులు బుట్టిరని యున్నది. ప్రతిశ్లోకమును బాగుగా పరిశోధించేసి సమన్వయించుకొని చూడుడు. దీనిని శ్రీయుత గడియారపు లక్ష్మీకాంత శాస్త్రి గారు (సుజాత సంపుటము౧ సంచిక(౩)లో తెనిగించి యున్నారు. మరియు శ్రీమాన్ శతావధానులు శేషాద్రిరమణ కవులు శిలాశాసనపత్రిక, భారతి మున్నగువానిలో ఈశ్లోకములకు స్పష్టముగా వ్యాఖ్యాన వ్యాసములు వ్రాసియున్నారు.

ఇందలియంశ మిట్లు చెప్పుచుండగా తమరు పేరోకశాసనము దీనికంటెపట్టి కొనుచున్నారు. అయితే ఈశాసన మబద్ధమేనా, స్పష్టపరుడు.

పానుగంటి శాసనములో మేలాంటికపద్యశ్లోక తెలియకపోయెనా? జగద్విఖ్యాతచరిత్రుడును, ఉదయాదిత్యునకు పౌత్రుడియు, భీమగోకర్ణులకు తాతయునగునట్టి ప్రథమ గోకర్ణ మహారాజేమయ్యెను? మరియు నీ పానుగంటిశాసనము భీముడొకడేకి, ఈముగ్గురొకరిని జేయించినదని నరసింగయము చెప్పుచున్నది. శాసనపురుడిలో భీమనారాయణయను నగ్రహారముఅని స్పష్టముగా చెప్పియున్నట్లయితే, ఈ పానుగంటి శాసనాంశము నిజమనబడదు. ఎందుకనగా ఉదయాదిత్యుని కొడుకులగు భీమగోకర్ణులలో భీముడు ఘనదుర్మార్గుడు, సోదరునికి విషము బెట్టిచంపినవాడు. సవతితల్లిని భార్యగావరించినవాడుగనుక ఉదయాదిత్యుని సోదరులలో చేర్చుకొనజేని (భీమనారాయణ) నగ్రహారము ఇచ్చెను అని స్పష్టమగు మన్నది. ఇట్టి సందేహాస్పదమగు పానుగంటిశాసనము మామిళ్ళపల్లి శాసనమునకు జోడించు పెట్టుపోసెనుము!

తమరు గోలకొండ పత్రిక ఇదే వ్యాసమున (మాఘబహుళము ౧౧—౧౨ పేరాలలో) వేయి స్తంభాలగుడిలో చెప్పబడిన రుద్రదేవునికి భీమగోకర్ణులు సమకాలపువారు కారని సాదకులెమునకలయు ననుచున్నారు. మరియు నదేకాలములో వేయిస్తంభాలగుడిశాసనపు రుద్రదేవుడు భీముని చంపినట్లున్నారు. సమకాలపు వారే కానప్పుడు చంపుటయెట్లు, సంబంధమేమి?

నేను ప్రథమ గోకర్ణునికి ఉదయాదిత్యుడు సోదరుడని చెప్పలేదు. ఉదయచోడుడని సోదరుడంటిని. వీరివృత్తుని కొంతకాలము కోమూరు రాజధానిగాయుండి తెప్పటు వీరి రాజ్యభాగములు కల్పించుకొని కోదూరునందుండి రాజ్యము చేయుచుండెను, కందూరునందు ప్రథమగోకర్ణుని నివాసమేర్పరచుకొనెనని చెప్పియున్నాను. ఈకందూరు, కోదూరుఅనునవి కూడ్పుగ మరికొన్ని పనస్వరము ౧౦మైళ్ల సమీపమున నే యున్నవి.

ఇక కందూరు మొదలుకొని తూర్పు శ్రీశైలము, పశ్చిమము జడిచర్ల, గోలకొండ, ఈశాన్యము రమానసి నల్లగొండ, దక్షిణము కృష్ణానది ఇదంతయు తెలుగుభాషదప్ప మరేమియులేదు. ఇందులోనే గోకర్ణ, ఉదయాదిత్య, భీమ గోకర్ణుల శాసనములున్నయవి, మరెచ్చటను లేవు. పర్యటనముచేసి చూచినాను, వలయునేని శాసనములు చూపింతును. వీరిరాజ్యము తెలుగుదేశము యినందున వీరిని తెలుగుచోళులు లేక దేవచోళులని అందుము.

ఇక కోదూరునుండి పశ్చిమము మైబుని వాయవ్యదిక్కునందు మఖ్తలు, నారాయణపేట, కొంత రాయచూరు ప్రాంతము కొంతగుల్బర్గాప్రాంతము గలసియున్నవి. ఇంతదేశము స్పష్టముగా కర్ణాటక భాష మాట్లాడువారు. ఇందులోనే ఉదయచోడుని శాసనములుగలవు. ఈ కారణమునుబట్టి వీరిరాజ్యము కర్ణాటకదేశమయినందున కోదూరువారిని కర్ణాటకచోళు లందుదు.

నాపర్యటనకాలమందు ఇంతమారము ౨-౩ సంవత్సరములలో చూచియున్నాను. వీరి దేశపటము (నక్ష) ఇప్పుడు నాయొద్దనున్నది. దాని ప్రతి మందుమీకు చిత్తము వెట్టినచో అంపుదును. అయ్యది చూడగా ఇప్పటికే నిదర్శనములు పూర్వశాసనముల సత్యత వెల్లడించును.

నేను సంపాదించిన శాసన మూలప్రతులన్ని యుతత్సంబంధమగు స్థానికవిషయములు మొదలుగా చాలవరకు(పస్పులలో శ్వేయగృహాక్నిలమున) చిక్కిపోయినవని మనవిచేసియున్నాను. కొలదిశాసనములు చోళులరాజ్యపటము నాయొద్ద మిగిలియున్నవి. ప్రయాణవ్యయములు భరించుచుందురేని నేనున్న యామున శాసనములు, దు స్థలములు చూపింపగలను. ఇంతకన్న నమ్మకము మరేమి కావలయును?

ప్రస్తుతము-అనారోగ్యముగానుండి పస్పుల మున నివాసము జేసినాను. కొంచెము ఆరోగ్యము అయినవెమ్మట ఖర్చులు భరించుకుందురేని పర్యటనము చేయుగా విశదము కాగలదు.

నాయభిప్రాయము నిజమైనచన్ని తెలుపవలెనది యేగాని గందరగోళములు వ్రాసి, తమ బోటి విద్వాంసులకు మనఃక్లేశములు గల్పించి, చరిత్రసత్యతకు భంగము గలిగించుటగాదు.

నాచిరునామా యీ క్రిందపొందుపరచబడినది -
కొణుదుర్గు గ్రామము, పరిగితాలూకా,
మహబూబునగరం జిల్లా.



గాంధిమహాత్ముడు

ఈవారములో హిందూదేశమందంతటను వీరి జన్మదినోత్సవము బహుభక్తిశ్రద్ధలతో జరుపబడుచున్నది.

హరిజనుని విలాపమునకు ప్రత్యుత్తరము

"గోలకొండ పత్రిక" 10 వ సంపుటము 37 వ సంచికయందు "హరిజనుని విలాపము" అను శీర్షికక్రింద (శ్రీయుత ముల్కలపాటి విద్యానందముగారిచే) ప్రకటింపబడిన వ్యాసరాజము గాంచితి

భాద్రపద శు॥ 10 నాడు జరిగిన హరికథాకాలక్షేపమున నేనుగూడా యొక ప్రేక్షకునిగా యుంటిని. అట్టితరి కొందరు క్రైస్తవులు హరికథ జరుగుస్థానమగు "శివాలయము" ప్రవేశించిరి. వారే "దేవాలయ" మనుకారణమున అటంకపరుపబడిరి. కాని "క్రైస్తవుల మందిరము" అను కారణమునగాదు. నేను హరికథ సమాప్తి యగువరకచ్చట నేయుంటిని. కాని యే "హరిజనుడు"ను దేవాలయమును ప్రవేశించుటకు ప్రయత్నించనూ లేదు, అటంకపరుపబడనూ లేదు........"హరిజనుడు"అను నామము మాలమాదిగ మొదలగు నిమ్నజాతి హైందవులకు గాంధి మహాత్ముడు చేసిన నామకరణము. కావున యీనామము క్రైస్తవులకు వర్తించునా? క్రైస్తవులందరు నిమ్నజాతీయులా? ఐనను వారు మతాంతర స్వీకరణము చేసినతర్వాత హరిజన శబ్దవాచ్యులగుట కెట్లర్హులు? ముల్కలపాటి విద్యానంద ప్రభృతులు మతాంతరులగుటకు పూర్వము హరిజనులై యుండవచ్చును. కానినేడు వారు "మాల, మాదిగ"లని పిలువబడుట కంగీకరించెదరా? పై యంశమును బట్టి దేవాలయమునకు (హరికథకు) వచ్చినవారు నిమ్నజాతి హైందవులగు "హరిజనులు" గాక క్రైస్తవులనియు, మందిరము "క్రైస్తవమందిరము" గా "శివాలయ" మనియు పాఠకులకు సుస్పష్టమయ్యెనని తలంచెద.

ఇక విద్యానందముగారు హిందూ సంఘమును సంబోధించుచు "హరిజనలు సత్యదేవతా మందిరము ప్రవేశింపగూడదను నియమము ప్రతిపాదింపబడినదా?" యని ప్రశ్నించిరి. హిందూమతమున "సత్యదేవత" "అసత్యదేవత" యని యీశ్వరని విషయమున భేదము చేయబడలేదు. ఈశ్వరుడొక్కడే క్రైస్తవులారాధించు దేవుడును, మహమ్మదీయులు ప్రార్థించు యీశుడును హైందవులర్చించు పరమాత్మయు ఒక్కడే. కాని యుపాసనామార్గములు మాత్రము భిన్నములు కాని యేమార్గమున నుపాసించినను సర్వవ్యాపియు, సర్వ జగన్నేతయును నగు ఈశ్వరునకే చెందుననియు హిందూమతము (ఆర్ష మతము) ప్రతిపాదించుచున్నది "సత్యదేవతా మందిరము" అనుమాట సరిగా "దేవాలయ"మనునను (హైందవ), "ఆలివారలు" అనుపదము "హరిజనులకు" వర్తించినచో, వారుదేవాలయమున ప్రవేశింప గూడదను నియమము హైందవ శాస్త్రములలో ప్రతిపాదింపబడినది అగిమశాస్త్రములు, పరాశర స్మృత్యాదులు ప్రమాణములు

అయినను యిప్పుడిప్పుడు సంయసంస్కర్తలు పండితాదులు తమ సహోదరుల మాద్పుకొని పవిత్రులైయుండు నట్లు నిర్ణయించిన తర్వాత పలువోట్ల దేవాలయముల ప్రవేశించుటకు సౌకర్యముల గలుగచేయుచున్న సంగతి జగద్విదితము. కావున హైందవేతరులు అక్షేప

[౧౧వ పేజి చూడుడు]

Printed and Published by G. Ramakrishua Reddy at the Golkonda Power Press, Hyderabad. Editor K. Balakrishna Reddy